ప్రజాశక్తి

Vol. 2, no. 44

(Feb. 16, 1947)

బెజవాడ, 1947

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 44

(Feb. 16, 1947)

Bejavāḍa, 1947

'హిల్ కాక్' విగ్రహం తొలగింపు

మద్రాసు, ఫిబ్రవరి 15

మాప్లా తిరుగుబాటు (1921) రోజులలో పోలీసు సూపరింటెండెంటుగా ఉండి దురంతాలు చేసిన హిల్ కాక్ స్మారక చిహ్నాన్ని ఇప్పుడున్న చావునుండి మదరాసు ప్రభుత్వం తొలగించింది. ఈ విగ్రహం ఇకమీద పోలీసు కార్యాలయంలో ఉంటుంది.

ఈ స్మారక చిహ్నాన్ని తొలగించాలని ప్రజలు చాంకాలం ఆందోళన చేశారు.

Regd. No. 4486

12 పేజీలు 3 అణాలు

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 16—2—47 ఆదివారం [సంచిక 44

ఈ సంచికలో

తాత్కాలిక ప్రభుత్వంలో ప్రతిష్టంభన సూచనలు

లీగుసభ్యులుండరాదని కాంగ్రెస్‌నాయకులు

బ్రిటన్‌కు నెహ్రూ మరొక లేఖ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14

రాజకీయ రంగంలో మరొక గాలిదుమారం రేగుతున్నది. లీగు రాజ్యాంగ సభలో చేరవన్నది: పైగా దానిని రద్దు చేయాలని కోరింది. అందుపై కాంగ్రెస్ నాయకులు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్రాశారు. రాజ్యాంగసభ, తాత్కాలిక ప్రభుత్వం రెండూ బ్రిటిష్ ప్రభుత్వ ప్రణాళికలోని భాగాలే గనుక, ఇవి రెండిటిలోను ప్రవేశించడానికైనా అంగీకరించాలి. లేదా రెండిటినీ నిరాకరించాలి అని వీరివాదం. లీగు రాజ్యాంగసభలో చేరవన్నదికాబట్టి లీగు సభ్యులు తాత్కాలిక ప్రభుత్వంలో ఉండడానికి వీలులేదు అని నెహ్రూ వైస్రాయిద్వారా బ్రిటిష్ ప్రభుత్వానికి ఈ నెల తొలిరోజుల్లోనే వ్రాశారు.

అందుపై తాత్కాలిక ప్రభుత్వంలోని లీగు సభ్యులుకూడ బ్రిటిషు ప్రభుత్వానికి కొత జాబు రాశారు. యథాప్రకారం కాంగ్రెస్ బ్రిటిషు ప్రణాళికను ఇచ్ఛతంగా అనుసరించలేదన్నారు. బ్రిటిషు ప్రణాళికను అక్షరాలా ఎవరైనా అంగీకరించారు అంటే అది ముస్లింలీగేనని. అలాంటి ముస్లింలీగును, అసలే బ్రిటిష్ ప్రణాళికను తమ యిష్టంవచ్చిన వ్యాఖ్యానంచేసే కాంగ్రెస్‌వాదులకన్నా తక్కువగా చూడరాదన్నారు. కాంగ్రెసుకు తాత్కాలిక ప్రభుత్వంలో ఉండే అధికారముంటే తమకూ ఆ అధికారం ఉండనే ఉందని ఈ లీగునాయకులు బ్రిటిష్‌ప్రభుత్వానికి తెలియజేశారు.

బ్రిటిష్ ప్రభుత్వం మౌనం

బ్రిటిషు ప్రభుత్వం ఇంతవరకూ జవాబే ఇవ్వలేదు. ఇంగ్లాండులో ఏర్పడిన బొగ్గుకరువుమూలంగా తమసంగతి తాము చూచుకోవలసి వస్తున్నది కాబట్టి బ్రిటిష్‌ప్రభుత్వం ఏమీ ప్రకటించే స్థితిలో లేదని రాయటర్ విలేఖరి మొన్నసూచించారు. అదీగాక పాలస్తీనాసమస్య తీవ్రతరరూపం దాల్చింది కాబట్టి ఆ విషయంలో ఏదో ఒక నిర్ణయంచేయడం అత్యవసరమని అంతదాకా ఇండియా సంగతి ఆలోచించదనికూడా రాశారు.

ఇప్పుడు పాలస్తీనా విషయంలో నిర్ణయం తేలింది. కాబట్టి ఇప్పటికి వారేమో నోరు మెదపడంలేదు. అసలు వైస్రాయి ఈ విషయంలో బాధ్యత వహించాలని జాతీయ పత్రికలు లీగును తాత్కాలిక ప్రభుత్వంలోకి తెప్పించిన వైస్రాయి ఇప్పుడుకూడ తానే బాధ్యత వహించవలసిఉంటుంది. కాని ఈ సమస్య తేల్చాలనీ వీరి వాదం.

నెహ్రూ తిరిగి జాబు వ్రాశారట

బ్రిటిష్ ప్రభుత్వం వెంటనే లీగు కరాచీ తీర్మానానికి బదులు చెప్పవలసిందంటూ నెహ్రూ తిరిగి వైస్రాయికి వ్రాసినట్టు ఈరోజు వార్తలవల్ల తెలుస్తున్నది.

బ్రిటిష్ ప్రభుత్వానికి తమ దేశపరిస్థితిలో చిక్కులున్నమాట నిజమే ఐనా భారత సమస్య విషయంలో వెంటనే ఒక ప్రకటన చేయడం అత్యవసరమని కాంగ్రెసునాయకులు భావిస్తున్నారు.

తాత్కాలిక ప్రభుత్వంలో లీగుసభ్యులుండకూడదన్న తమ కోరికను బ్రిటన్ నిరాకరించవచ్చునని కూడ కాంగ్రెసు నాయకులు తలంచుతున్నారు.

గాంధీజీతో ఉత్తరప్రత్యుత్తరాలు

కాంగ్రెసునాయకులు ఈ విషయంలో గాంధీజీతో రాయబారాలు సాగిస్తున్నారని కూడ తెలుస్తున్నది.

నెహ్రూ తిరిగి వ్రాసిన ఉత్తరం వ్రాశాడన్న సంగతి లండన్ అధికార వర్గంలో ధ్రువపడడంలేదని లండన్ రాయిటర్ విలేఖరి తెలుపుతున్నారు.

కాంగ్రెస్ తాత్కాలిక ప్రభుత్వం వదిలితే—

విషమ పరిస్థితి ఏర్పడుతుందని ఆంథోని

లాహోర్, ఫిబ్రవరి 14

అఖిలభారత ఆంగ్లో - ఇండియన్ సంఘ అధ్యక్షుడు ఫ్రాంకు ఆంథోని ఒక సభలో ఇలా అన్నాడు:

"తాత్కాలిక ప్రభుత్వం నుండి కాంగ్రెసు వైదొలగే వార్తలే నిజమైతే దాలక్లిష్టపరిస్థితి ఏర్పడుతుంది. అందుతో పాటు దేశంలో పెద్ద ఉద్యమం రావచ్చు. అప్పుడు కాంగ్రెసులోని విప్లవకర శక్తులు బలపడి బ్రిటిష్ భారత సంబంధాలు చెడిపోతాయి."

మతప్రాతినిధ్యం పోవాలి

దేశంలోని మైనారిటీలగూర్చి చెప్తూ ఆంథోనీ ఇలా అన్నాడు.

"నేనూ ఒక మతవర్గానికి నాయకుడనే అయినప్పటికి, మత ప్రాతినిధ్యం మతాలనుబట్టి ఉద్యోగులపంపకం పోవాలని కోరుతున్నాను. కాని ఇదంతసులభసాధ్యంకాదు. ఇప్పుడు మైనారిటీలు తమ తమ వర్గాలలో ఐక్యతను ఏర్పరచుకోవాలి.

"భారత క్రైస్తవులలో విభేదాలున్నవి వారి సంఖ్యకు తగినట్టి ఐక్యతకూడ ఏర్పడితే, రాజకీయరంగంలో వారొక ప్రధాన శక్తిగా పరిణమించగలరు.

బ్రిటన్ ఆర్థికంగా దమ్మిడీఎత్తు పని చెయ్యలేదు

"ఇన్నాళ్లేండ్లు బ్రిటన్ పరిపాలన సాగించినా దేశంలోని నిరుద్యోగం విపరీతంగా ఉంది. ఆర్థిక సమస్యలో శతాంశం కూడ పరిష్కరించడానికి పూనుకోలేను. ఇందుతో దేశంలో కార్మిక సంక్షోభం, ఆందోళన ఏర్పడినవి.

కార్మికుల ఆందోళనలో రైల్వేలలోని ఆంగ్లో - ఇండియన్లు పాల్గొరాదంటూ కార్మికుల జీతాలు హెచ్చుచేయాలని, పనిగంటలు తగ్గించాలనిమాత్రం ఈయన కోరాడు. కాని దేశ సంపదను బట్టి ఆజీతం ఉండాలని ఈయన అన్నాడు. దేశసంపదకుమించి కార్మికులేమీ అపేక్షించడం లేదనీ. జీవితానికి తగిన జీతాలైతే చాలునని వారు కోరుతున్నారని ఈయనకు తెలీమకాబోలు.

హజాంగ్ ప్రజలను నిర్మూలించాలని ఎత్తు

కామ్రేడ్ బంకింముఖర్జీ ప్రకటన

కలకత్తా, ఫిబ్రవరి 14

అఖిల భారత కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బంకిం ముఖర్జీ సుసాంగ్‌లోని హజాంగ్ ఆదివాసులపై మిలిటరీ చేస్తున్న దురంతాలను తెలుపుతూ వైస్రాయికీ, పండిట్ నెహ్రూకు, పటేల్‌కు, బ్రిటిషు పార్లమెంటులోని కమ్యూనిస్టుసభ్యుడు విలియంగలాచర్‌కు ఈ క్రింది తంతులు పంపించారు.

"వస్తురూపంలోగాక ధనరూపంలో మక్తా నిర్ణయించమంటూ కోరుతూన్న సుసాంగ్ (మైమన్‌సింగ్ జిల్లా) రైతులను అణచివేయడానికై మరతుపాకులు విమానాలు ఉపయోగించబడుతున్నాయి రైతులపై రోజూ కాల్పులు జరుగుతున్నాయి ఊళ్ళకు ఊళ్ళే తగులబెడుతున్నారు. సైనికులు ఆ ప్రాంతంలోని ఆహార పదార్థాలన్నీ దోచివేసుకొన్నారు. ప్రజలకు ఆహారం అందనివ్వడంలేదు. అక్కడి ప్రజానీకాన్నంతనూ నిర్మూలించేస్తున్నారు. కాంగ్రెస్ - లీగ్ నాయకుల ఆటంకాలను లెక్కచేయడంలేదు. పరిస్థితులు చాలా ప్రమాదకరంగా వున్నాయి. మీరు వెంటనే కలుగజేసుకోవాలి."

కేంద్ర ప్రభుత్వం నుండి లీగు తొలగాలి

హిందూమహాసభ దృక్పధం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14

ముస్లింలీగు రాజ్యాంగసభను బహిష్కరించింది గనుక తాత్కాలిక ప్రభుత్వం నుండి లీగుసభ్యులు వైదొలగాలని, అఖిలభారత హిందూమహాసభ అధ్యక్షుడు భోపాట్కర్ ప్రకటించాడు.

భారతదేశాని కంతటికి నూతన రాజ్యాంగాన్ని ఇప్పటి రాజ్యాంగసభ తయారుచేయాలని కోరాడు. ఎవరు వచ్చినా రాకపోయినా సరే నన్నాడు.

నిష్తార్ ఓటింగ్‌పై కేంద్ర శాసన సభలో రూలింగు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14

ముస్లింలీగు సభ్యులు కేంద్ర శాసన సభలో ఇటీవల నిరసన తీర్మానం తెచ్చారు. సరిహద్దువిధానాన్ని ఖండిస్తూన్న ఆ తీర్మానం ప్రభుత్వంపై నిరసన తెలుపుతున్నది. ఆఖరుకు ఆ తీర్మానం 6 - 16 వోట్లతో ఓడిపోయింది.

అప్పుడొక సమస్య బయలుదేరింది. ఓటింగుజరుగుతున్నప్పుడు ప్రభుత్వంలో వున్న లీగు సభ్యులు చుంద్రిగర్, లియాకతాలీఖాన్‌లు బయటికి వెళ్ళిపోయారు. మౌలానా ఆజాద్‌కూడ మొగం తప్పించారు. కాని, కౌన్సిల్ సభ్యులయిన నిష్తార్, గజన్‌ఫర్ ఆలీఖాన్‌గారలు ఓటింగులో పాల్గొన్నారు.

ఇది తప్పని, కౌన్సిలు సభ్యులు కేవలం ప్రభుత్వపక్షంగా ఢిల్లీఅసెంబ్లీలో మాట్లాడడానికే హక్కుంది కాని. ఓటు చేయ వీలులేదని ఈరోజు అధ్యక్షుడు 'రూలింగు' యిచ్చాడు.

ఈరోజు లీగు సభ్యుడు అహ్మద్ జాఫర్ ఒక బిల్లు తెచ్చాడు. లైసెన్సు ఆయుధాలు ఎక్కడికైనా పంపడానికి వీలుండాలని ఈ బిల్లు కోరుతుంది. పటేల్ దీనిని వ్యతిరేకించాడు. ఈ బిల్లును అసెంబ్లీ నిరాకరించింది.

దక్షిణాఫ్రికా ప్రభుత్వ దుశ్చర్య

దక్షిణాఫ్రికా భారతీయ నాయకులైన డాక్టర్ దాదూ, జి. ఎమ్. నాయకర్‌గార్లు భారతదేశానికి రాగోరగా, దక్షిణాఫ్రికా ప్రభుత్వం వారికి పాస్‌పోర్టు నివ్వలేదు. ఈ విషయమై ప్రశ్నించగా నెహ్రూ ప్రశ్నోత్తరాల సమయంలో యిలా జవాబిచ్చాడు:

"వారు భారతదేశానికి రాకుండా ఆ ప్రభుత్వం చేసినందుకు విచారపడుతున్నాం. కాని ఆ దేశీయుల విషయంలో ఆ ప్రభుత్వంచేసిన చర్యపై మేమేమీ చెయ్యలేము."

పాలస్తీనా సమస్యను మిత్రరాజ్య సమితికి వప్పగిస్తారు

బ్రిటిష్ ప్రభుత్వ నిర్ణయం

లండన్, ఫిబ్రవరి 14

పాలస్తీనా అంతిమ సమావేశం ఈవేళ జరిగింది. పాలస్తీనా సమస్యనంతటినీ మిత్రరాజ్యసమితికి వప్పగించడానికి బ్రిటిష్ ప్రభుత్వం నిర్ణయించిందని బెవిన్ అరబ్బు ప్రతినిధుల ఎదుట ప్రకటించాడు. బ్రిటన్ చేసిన సూచనలు ఎవరికీ అంగీకారం కాలేదు కాబట్టే ఇలా నిర్ణయించవలసివచ్చిందట.

అరబ్బు, యూదు ప్రతినిధివర్గాలు తమ తమ ప్రదేశాలకు వెళ్ళిపోతున్నారు. పాలస్తీనా సమస్యను బ్రిటన్ భద్రతాసంఘం ఎదుట పెడుతుందో, లేక సెప్టెంబరులో జరిగే మిత్రరాజ్యసమితి మహాసభ ఎదుట పెడుతుందో ఇంకా తేలలేదు.

బ్రిటిష్‌ప్లాను వివరాలు

మొన్న బ్రిటిష్ ప్రభుత్వం సూచించిన ప్లానులోని ముఖ్యాంశాలివి—

(1) తమ తమ ప్రజలు అధిక సంఖ్యాకంగా ఉన్న ప్రాంతాల్లో యూదులు, అరబ్బులు ప్రతినిధిసంస్థలద్వారా స్థానిక పరిపాలన సాగించుకుంటారు. ఆ ప్రాంతాల్లోని మైనారిటీ ప్రజల హక్కులను కేంద్ర ప్రభుత్వం బ్రిటిష్‌ప్రభుత్వం కాపాడుతుంది.

(2) శాసన నిర్వాహబాధ్యత, పరిపాలన బాధ్యత హైకమీషనరుదే. అరబ్బు, యూదు ప్రతినిధులున్న సలహా సంఘం ఒకటి ఉంటుంది.

(3) మొదటి రెండేళ్ళలో నెలకు 4,000 మంది చొప్పున యూదులు పాలస్తీనాలోకి వస్తారు.

(4) భూమి అమ్మకంపై స్థానికంగా కంట్రోలు ఉంటుంది.

(5) అయిదేళ్ళ తరువాత స్వతంత్ర పాలస్తీనా రాజ్యాంగ ప్రణాళిక తయారు చేయడంకోసం రాజ్యాంగ నిర్మాణసభకు హైకమీషనరు ఎన్నికలు జరుపుతారు.

పరిస్థితులుచక్కబడకముందే యూదులకు సంఖ్యాబలాన్ని చేకూర్చే సూచనలూ, కేంద్ర ప్రభుత్వాధికారాన్ని బ్రిటిషువారు తమ చేతుల్లోనే ఉంచుకోవాలనే ఉద్దేశమూ ఈప్లానులో స్పష్టంగా కనబడుతున్నాయి.

బ్రిటిషువారు తొలగిపోవాలి

మొన్న 12 వ తేదీని జరిగిన సమావేశములో బ్రిటిష్ పలపదేశమంత్రి క్రీచ్‌జోన్సు అరబ్బు ప్రతినిధులనిలా అడిగాడు.

"పాలస్తీనానుండి బ్రిటిష్‌వారు పూర్తిగా తొలగిపోవాలని మీరు కోరుతారా. అలా చేస్తే దేశపరిస్థితులను మీరు అదుపాజ్ఞల్లో ఉంచుకోగలరా?"

"బ్రిటిషువారు తొలగిపోవాలనే మేము నిశ్చితంగా కోరుతున్నా"మని అరబ్బులు జవాబు చెప్పారు. "ప్రభుత్వ బాధ్యతలను తీసుకోడానికి మేము సిద్ధంగా ఉన్నాము" అని అన్నారు.

బర్మా జైల్లో ఖైదీల హత్య

రంగూన్, ఫిబ్రవరి 13

ఇన్సీన్ (బర్మా) జైలులో అధికారుల దుర్ణయాలకు అసమ్మతి తెలిపినందుకై ఖైదీలపై జైలు వార్డర్లు తుపాకులు కాల్చారు. ఫలితంగా 7 గురు చనిపోయారు. చాలమంది గాయపడ్డారు.

ఈ హత్యాపుదంతం దేశంలో అన్ని పార్టీల అసహ్యానికి గురిఅయింది. ఆంటీ ఫాసిస్టు లీగు ఆధిపత్యాన జరిగిన బహిరంగసభలో ఈ ఘటనపై విచారణ కోరుతూ తీర్మానించారు.

పంజాబ్ లీగు అధ్యక్షుని అరెస్టు

లాహోర్, ఫిబ్రవరి 13

పంజాబ్ ముస్లింలీగుతాత్కాలికఅధ్యక్షుడు మాలిక్ షౌకత్‌అలీని నేడు ప్రజారక్షణ ఆర్డినెన్సుక్రింద అరెస్టు చేశారు.

పంజాబ్ ముస్లింలీగు కౌన్సిల్ సభ్యులు రహంతుల్లాకూడా నేడుదయం అరెస్టు చేయబడ్డారు.

10 మంది మెడికల్ కాలేజీ ముస్లిం విద్యార్థులతోనూ 70 మంది లీగ్ సేవకులతోను ఏర్పడ్డ పాకిస్థాన్ అంబ్యులెన్సు కోర్‌ను నేడు పంజాబు ప్రజారక్షణ ఆర్డినెన్సుక్రింద అరెస్టు చేశారు.

'పీపుల్స్ ఏజ్' సంపాదకీయం ★ ★ ★

లీగు ఉద్యమం మతకలహ కారణం కారాదు

పంజాబు నిర్బంధవిధానాన్ని ప్రతి దేశభక్తుడు ఖండించాలి

లీగు మతవిద్వేష ధోరణిలో ఉద్యమం పడకుండా చూడాలి

కమ్యూనిస్టులు లీగు ఉద్యమంలో చేరరు

ముస్లింలీగు ఆరంభించిన ప్రజాఉద్యమం పంజాబును జనవరి 24 నుండి వంచలింప జేసింది. ఆర్డినెన్సుపు ధిక్కరించి సభలూ, ఊరేగింపులూ, టియర్‌గాస్ ప్రయోగం లాఠీచార్జీలు రోజూవారీ సంఘటనలయ్యాయి. కనీసమనుకున్నా ఇద్దరు చనిపోయారు. అనేకులు గాయపడ్డారు. ఈఉద్యమం ఆరంభ మయినప్పటినుండి అరెస్టయినవారి సంఖ్య లీగువర్గాల అంచనా ప్రకారం 15000. ఇప్పటికి రిమైన్ చేయబడినవారిసంఖ్య 1000. 520 మందిపై విచారణ జరుపుతున్నామని, 417గురికి శిక్షవేశామని, 100మందిపైవిచారణ జరగవలసివుందని, 102 మంది జైళ్ళలో నిర్బంధింపబడివున్నారని పంజాబు ప్రభుత్వమే ప్రకటించింది.

ఇందులో పంజాబు శాసనసభలోని 79 లీగు శాసనసభ్యులలో 75 మంది జైళ్ళలో ఉన్నారు — అంటే మొత్తం శాసనసభ్యులలో మూటికి 40 వంతుల జైళ్లో ఉన్నారు. స్త్రీల ఊరేగింపులపై టియర్‌గాసు ప్రయోగించడం, లాఠీచార్జీ చేయడం ప్రభుత్వమే ఒప్పుకుంటున్నది. ఫిబ్రవరి 8 వ తేదీన పోలీసు లారీలో వున్న స్త్రీలపై టియర్‌గాసు ఉపయోగించలేదో రెండు దూరంలో వారిని వదిలివేసినవారు.

దమననీతిని ప్రతివారూ ఖండించాలి

పంజాబు పోలీసుల విశృంఖల విధ్వంస మైన ఈ శాసన దమననీతి, నిర్బంధ విధానం నాయకుపార్టీకి చెందినవారైనప్పటికి ప్రతి దేశభక్తుడూ తీవ్రంగా ఖండించక తప్పదు.

పంజాబులోని సంఘటనలు యావత్ భారత రాజకీయ వాతావరణంలో ప్రత్యేక మైనవి కావు. అందులో విపరీతరాని భాగాలే అవి. కొన్ని వారాలనుండి భారతదేశ సర్వవ్యాపితమైన మతకలహ పరిస్థితి దాగు వడిన హూసవల కనపించాయి. సోదర యుద్ధం బోయి ఆ స్థానంలో మహోజ్వల మైన హిందూ ముస్లిం ఐక్య శేరాగా; బోరాబం బెంగాలులో బయలుదేరింది. బీహారులో కూడా ఇలాగే జరిగింది. వీటన్నిటికన్న పంజాబు, నిరంకుశోద్యోగులెంత రెచ్చగొట్టినా మతకలహాలలోపడిపోకుండా ప్రత్యేకించి ఉండగలిగింది.

దేశంలో మాతవంగా మతకలహాలెన్ని ఉన్నా ముందుకొస్తున్న పత్తెంవెల్లువను, రైతుపోరాటాలను అణచివేసేందుకై బ్రిటిష్ పరిపాలకులు కోవడం మరొక మతకలహ తరంగానికై ప్రాకులాడారు. అలా మతకలహాలు చెలరేగినప్పుడే దేశాన్ని విరిచి తమ పెత్తనంక్రింద ఉంచుకోవీలైన తమ ప్రణాళికను భారతదేశంపై రుద్దడానికి వీలేర్పడుతుంది. అందుకు తగిన ఒత్తిడికి వందు చిక్కుతుంది.

దేశాన్ని సోదర కలహంలో ముంచేందుకు బ్రిటిష్ కుట్ర

గవర్నర్ జెంకిన్సు, అతని సివిల్ సర్వీస్ ఉద్యోగులూ, ముస్లింలీగు జేతనల్ గార్డులూ, రాష్ట్రీయ స్వయంసేవక సంఘాన్ని నిషేధిస్తున్న సమయంలో, బ్రిటిష్ అను కూలుడైన ప్రధాని ఖైజర్ ఖాన్ టివానాతో మంత్రివర్గం గుసగుసలాడుతున్నారు. అది యాదృచ్ఛిక సంఘటన కాదు. పేపెలా, జెంకిన్సు దీర్ఘంగా ఆలోచించి అద్దిపూర్వం మతకలహాలను రెచ్చగొట్టేందుకు ప్రయత్నించారు. ఆ తరువాత ఈ నిషేధించడం జరిగింది. ఆజ్ఞాపత్రికలను కొనిపోయిందుకే జైళ్ళను ఢిల్లీకి పిలిపించుకున్నారు.

నేషనల్ గార్డును నిషేధించినందుకు పంజాబు లీగు అసమ్మతి తెలిపింది. ఈ అసమ్మతి ఉండగా తప్పనిసరిగా సర్వే ఆందోళనను మరొక సోదర యుద్ధం జ్వాలగా మార్చి వేలసుకుందని పేపెల్. జెంకిన్సు – జైజర్లు అంచనా వేశారు, అది పంజాబులో సేకాక దేశమంతటా మతకలహాలకు దారితీస్తుందని ఆశించారు. ఏ మాత్రం

మతద్వేషాలు రెచ్చిపోకుండా ఉన్నట్టి, ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఎంతో శాంతంగా ఉన్న పంజాబులో స్వచ్ఛంద సేవక దళాలను నిషేధించారంటే ఇంతకంటే వేరొక రీతిగా అర్థం చెప్పలేము.

జనవరి 24 తేదీ లీగు స్వచ్ఛంద సేవకుల కార్యాలయాలను సోదా చేయడంతో ఉద్యమం ఆరంభం కావడంతోనే, ఆ దేరోజునే పి. బి. డీ. ఏజంట్లు మతకలహాలను రెచ్చ గొట్టేందుకు ప్రయత్నించారు; సోదాలు జరుగుతుండగా లీగు కార్యాలయం ముందు గుమికూడిన జనసముదాయంపై ప్రక్కనున్న హోటలు నుండి రాళ్ళు రువ్వబడినవి.

జనవరి 25 వ తేదీ ఒక ముస్లింల గుంపు (తర్వాత వీరు పి. బి. డి. ల ఏజంట్లని తేలింది.) లీగు సభను చెదరగొడుతున్న సిక్కు పోలీసులపై మత దూషణలు ఆరంభించారు.

పి. బి. డి. ఏజంట్లు ఇద్దరు కట్టుకొని, గాంధీ టోపీలతో బయలుదేరి ముస్లిం స్త్రీల ఊరేగింపు జరుపుతుండగా అల్లరిచేశారు. శాంతివరం పోరాటంలో రెచ్చగొట్టడానికి ప్రయత్నించారు. మీదన్ రోడ్డులో ఒక ఇంటి మీదినుండి లీగు ఊరేగింపుపై రాళ్ళు రువ్వారని ఒకవార్త వచ్చింది.

కాని సోదర కలహానికి విప్పంటించాలని చేసిన ఈ ప్రయత్నాలన్నీ హిందూ, ముస్లిం, సిక్కు ప్రజాసామాన్య దృఢనిశ్చయం మూలకంగా విఫలమయ్యాయి.

మతవిభేదాలు రానీయకుండ ప్రయత్నాలు

జైలుకు వెలుపల ఉన్నప్పుడు మియాఁ ఇఫ్తికారుద్దీన్‌లాంటి లీగు నాయకులు మత కలహాలను రెచ్చగొట్టే ప్రయత్నాలకు వ్యతి రేకంగా దాలపని చేశారు. సమైక్యత ఎంత అవసరమో నొక్కి చెప్పారు. వీరి సోదర సంతోషము, తమలోవున్న తీవ్ర సామ్రాజ్య వ్యతిరేకభావంతోను ప్రజాసామాన్యం తమ ప్రదర్శనాలను మతకలహ విరుద్ధంగా జరప గలిగారు.

మరొకవేపు హిందువులు, సిక్కులు ఈ పోలీసురాజ్యంలో తాముా దాదపరి పనుగెత్తి వున్నవారు కాబట్టి, ఈ నిర్బంధవిధానానికి వ్యతిరేకంగా తామే పోరాడాలని ఆందోళన సడుతున్నవారు కాబట్టి నేటి లీగుఉద్యమాన్ని వ్యతిరేకభావంతో చూడడంలేదు. ఈ ఆర్డినెన్సు రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడడమే లీగు ఉద్యమానికి ప్రధానాశయం కాకపోయి వుంటే ఇతర మత ప్రజలింత అనుకూల భావంతో వుండివుండరు. వాస్తవస్థితిలో కొన్నచోట్ల ప్రభుత్వదౌష్ట్య నిర్బంధవిధానానికి లీగు సభ్యులు ధైర్యంతో ఎదుర్కొన డము చూసి హిందువులు, సిక్కులు ఉత్సాహ భరితులయ్యారు. నాయకులని ఉత్సుకతను కనబరచారు. టియర్‌గాసు లాఠీచార్జీలలో గాయపడిన లీగు అనుచరులకు ప్రథమచికిత్స చేసి, హిందుసిక్కు సంఘటనలు కూడ కొన్ని మాత్రమే సమకూర్చి జరిగాయి.

మతద్వేషధోరణి వస్తున్నది

కాని ఈ ఉద్యమాన్ని దుర్వినియోగ పరచి మరొక మత కలహం చెల్లువకు లేవ దీయాలన్న సామ్రాజ్య వాదుల కుట్ర ఏమాత్రం అణిగిపోలేదు. ముస్లింలీగు కార్యవర్గం రాజ్యాంగ సభలో పాల్గొన కూడదని నిశ్చ యించి, దానిని రద్దుచేయాలని కోరడంతో నేటి ఉద్యమంలో మత దృక్పథం లేకపోయినా ఇదివరకటి కన్నా అది పంజాబు ప్రభుత్వానికి కల్గించింది.

పంజాబు పరిస్థితిపై అఖిలభారత ముస్లిం లీగు కార్యవర్గం ఒకతీర్మానం చేసింది. అందులో మతకలహ ప్రమాదం రానీకండని హెచ్చరించింది. నేటి ఉద్యమం కేవలం పౌరహక్కుల కోసమేనని చెప్పింది. కాని, ఇందుతోపాటు పంజాబు మంత్రివర్గాన్ని మొత్తంగా ప్రజాప్రాతినిధ్యం వహించని ప్రజాబలంలేని ప్రభుత్వమని వెల్లడించింది. "సంయుక్త ముస్లిం రాజకీయ సంఘటనపై" యుద్ధం ప్రకటిస్తున్నదని నిందించింది.

లీగు నాయకులందరిని జైలులో త్రోయ డంతో అప్పుడే పరిస్థితి కొంతమారింది. పూర్వమున్న సామ్రాజ్యవాదవ్యతిరేక నినాదా లకువిరుద్ధంగా లీగు ప్రదర్శనాలలో అప్పుడే మతవినాదాలు, మంత్రివర్గవ్యతిరేక నినాదాలు వినిపిస్తున్నవి. పంజాబు వెలుపల నుండి వచ్చిన లీగు నాయకులు (ఉదాహరణకు సరిహద్దు రాష్ట్రానికి చెందిన అబ్దుల్ కయూం) వాలంటీర్లతో అతిప్రమాదకరమైన (బీహారును జ్ఞాపకముంచుకోవండి) ఇలాంటి నినాదాలను తమ ఆందోళనలో కలిపివేస్తున్నారని వింటున్నాము.

ఇలాంటి ధోరణిమూలంగా, లీగు నాయ కుల ఈపోరాటాన్ని కేవలం పౌరహక్కుల సమస్యమీదనే నడుపుతున్నామని చెబుతున్న ప్పటికీ, క్రమక్రమంగా విచ్ఛిన్నకరమైన మతవిద్వేషాలవైపు పడిపోవచ్చునని భోధ పడుతున్నది.

లీగు ప్రభుత్వం క్రింద దమననీతి

అఖిలభారత ముస్లింలీగు నాయకులు పూర్వమెన్నడూ, ఎక్కడా పౌరహక్కుల గూర్చి నోరు మెదిపినవారుకారు. తమ ప్రభుత్వమున్న బెంగాలులో, తామే పంజాబు లాగే దారుణమైన ఆర్డినెన్సులను అమలుపరు స్తున్నారు. పదిహేను జిల్లాలలో 144 సెక్షన్ అమలుపరచారు. గడచిన రెండు నెలల్లో 5000 రైతులను అరెస్టుచేశారు, లేదా వారిపై వారంట్లిచ్చారు. ఏడుగురు కిసాన్ వీరులను పోలీసులు, జోతేదార్లు హతమార్చారు. ఇవన్నీ బెంగాలు లీగు ప్రభుత్వం క్రింద జరుగు తున్నవి.

ఇలాంటి లీగు నాయకులు పంజాబు ఆర్డి నెన్సుకు వ్యతిరేకంగా కేవలం పౌరహక్కుల కోసమే పోరాడుతున్నారంటే నమ్మ వీల్లేదు. ముస్లిం సామాన్య ప్రజల సామ్రాజ్య వ్యతి రేక భావాన్ని తమ అధికారవాంఛా నాటకంలో ఉపయోగించుకొనేందుకు మాత్రమే వీరు చూస్తున్నారు.

లీగునాయకుల దృష్టిలో పంజాబు ఉద్య మము కేవలం అభివృద్ధినిరోధక రూపంలో బ్రిటిష్ ప్రణాళికను అమలు జరిపించేందుకు ఒత్తిడి తేవడానికేగాని మరొకందుకుకాదు.

నేటి ఉద్యమాన్ని మతద్వేష మార్గాల లోకి త్రిప్పే ప్రయత్నాలన్నింటిని అభ్యుదయ వంతులూ నిజాయితీగలవారూ అయిన లీగు సభ్యులు, ముస్లిం వర్కర్లు, రైతులు ప్రతి ఘటించాలి.

అఖిలభారత లీగునాయకుల అభివృద్ధి నిరోధక ఆశయాలనుకూడ అధికారవాంఛా పూరితమైన రాజకీయాలనుండి తమ పోరా టాన్ని పూర్తిగా వేరుపరచాలి. కాంగ్రెసు వాదులైన హిందుసిక్కు ప్రజాసామాన్య జలాన్ని దేశాభ్యున్నతికై నడిపిన దారిలో తమ ఉద్యమాన్ని పంజాబు ముస్లింలు నడపాలి. హిందువులు, సిక్కులుకూడ ఆర్డినెన్సు రాజ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు.

కమ్యూనిస్టుపార్టీ స్వతంత్ర కార్యక్రమం

ఇలాంటి మత విభేదాలతో కమ్యూనిస్టు పార్టీకి, సంఘటిత కార్మిక వర్గానికి, రైతు వర్గానికి ఏమాత్రం సంబంధం లేదు. ఇది సుస్పష్టమైన విషయం. ప్రబల స్వేచ్ఛా స్వతంత్రాలపై, పౌరహక్కులపై దాడిచేసే పంజాబు ప్రజారక్షణ ఆర్డినెన్సులాంటి ఆర్డి నెన్సులను ప్రతి రాష్ట్రంలోను కమ్యూనిస్టు పార్టీ ప్రతిఘటిస్తుంది.

పంజాబులో ఆర్డినెన్సు అమలుపరచిన వెంటనే, లీగు నాయకులింకా ఉద్యమాన్ని గూర్చి ఊహించనైనా ఊహించకముందే కమ్యూనిస్టులు కాంగ్రెసు లీగు నాయకులను కలుసుకున్నారు. ఈ నిర్బంధ శాసనాలను రద్దుపరచేందుకు పౌరహక్కుల పునరుద్ధర ణకు సంయుక్త పోరాటం జరుపుదామని అడిగారు. కాని అప్పుడు కాంగ్రెసువాదులు గాని, లీగువాదులుగాని అలాంటి ఉద్యమం మంచిదేనని కుట్రప్రియాలు పలకడంతప్ప అందుకు అంగీకరించలేదు.

పోటీరాజకీయాలతో సంబంధంలేదు

పంజాబు కమ్యూనిస్టులు ఈ ఆర్డినెన్సుకు వ్యతిరేకంగా తమ ఉద్యమాన్ని ఆందోళనను సాగిస్తూనే ఉంటారు. కాని, సంఘటిత హిందూముస్లిం సిక్కు ప్రజలలో జరిగే ఈ సంయుక్త ఆందోళన స్పష్టంగా లీగు ఉద్యమానికి చేరకుండా ప్రత్యేకించి ఉంటుంది. లీగు నాయకుల పోటీరాజకీయాలతో దానికి ఏలాంటి సంబంధమూ ఉండదు.

లీగు ఉద్యమం మత కలహంగా మారకుండా చేసేందుకు కమ్యూనిస్టుపార్టీ తన శక్తిని వినియోగిస్తుంది. ఆర్డినెన్సుకు వ్యతిరేకంగాహిందూముస్లిం సిక్కుసంయుక్త ఉద్యమం లో కార్మికకర్షకకార్యక్రమంలో నడుస్తూ మతకలహాల ప్రమాదాన్ని గూర్చి హెచ్చరిస్తూ మతకలహాలను రెచ్చగొట్టే పరిస్థితుల్లో పడుతూ తన కర్తవ్యాన్ని నెరవేరుస్తుంది.

హిందూ ముస్లిములు సోదరులు

జనవరి 28 వ తేదీనాటికే సరిహద్దు రైల్వేలోని 10 వేల హిందూ, ముస్లిం, సిక్కు కార్మికులు అరుణ పతాకాలధ్వజాలతో ఆర్డి నెన్సు రాజ్యానికి వ్యతిరేకంగా మహా ప్రదర్శనం చేశారు. ప్రఖ్యాత విప్లవ ఉద్యమ నినాదమైన "హిందూ ముస్లిములు సోదరులు" అన్న నినాదాన్నిచ్చారు.

నిరంకుశ శాసనాలు చేసేవారికీ, ఇలాంటి నిరంకుశత్వానికి వ్యతిరేకమైన దేశ రక్తరావాన్ని తమ అభివృద్ధి నిరోధక ఆశయాల కోసం ఉపయోగించుకొన జూచేవారికీ కూడ విరుద్ధంగా ఈ నినాదం సమైక్యత నేర్పగల గలదు. ఈ నినాదం, పంజాబు పరిస్థితిలో నుండి మరొక వరుస మతకలహాలను లేపా లనిచూచే బ్రిటిష్ ఎత్తుగడలను భగ్నంచేయ గలదు.

బహుభార్యాత్వ నిషేధం, విడాకుల బిల్లులు

బొంబాయి, మదరాసు అసెంబ్లీలలో చర్చలు

బొంబాయి, ఫిబ్రవరి 14

హిందూ మతానికి చెందిన అన్ని కులములవారికీ కొన్ని పరిస్థితులలో విడాకులు పొందేటందుకై అధికారం యిస్తూ, ఒక బిల్లు బొంబాయి గెజెట్‌లో ప్రకటించబడింది.

భర్త నపుంసకుడయినా, 7 ఏళ్ళ కాలం విడిచిపోయినా, కనిపించకుండా పోయినా, 7 ఏళ్ళకాలం పిచ్చి; కుష్ఠు మొదలగు రోగాలు కలిగివున్నా అతని భార్య విడాకులు పొందవచ్చు. భర్త రెండవ భార్యను కట్టుకుంటే మొదటి భార్యకు విడాకులు పొందడానికి అధి కారం వుంటుంది. వివాహకాలంలో రెండవ భార్యను కలిగివున్నాడనే హేతువువలన రెండవభార్య, తదితర భార్యలు విడాకులు పొందలేరు.

కొరడాదెబ్బల చట్టం

1941 సంవత్సరం నాటి కొరడా దెబ్బల చట్టాన్ని కొన్ని సవరణలతో తిరిగి అమలు జరిపేటందుకై బొంబాయి ప్రభుత్వం ఒక బిల్లును ప్రకటించింది. బొంబాయి సిటీ పోలీసు ఆక్టు, బొంబాయి జిల్లా పోలీసు ఆక్టుల క్రింద కొన్నింటి నేరాలకు కొరడాదెబ్బలు శిక్ష విధి దానికి చట్టం అవకాశం ఇస్తుంది.

బహుభార్యాత్వ నిషేధపు బిల్లు

మద్రాసు, ఫిబ్రవరి, 12

బహుభార్యాత్వాన్ని నిషేధిస్తూ.

విడాకులకు అధికారం కలిగిస్తూ శ్రీ కాశీశ్వరరావుగారు బిల్లు ప్రవేశపెట్టడానికై అనుమతి కోరారు. అంగీకరించబడింది. త్వరలోనే బిల్లు గెజెట్‌లో ప్రకటిస్తారు.

బిల్లును గురించి శ్రీ కాశీశ్వరరావు గారు ఇలా అన్నారు.

"వివాహ విధుల విషయంలోను, ఆస్తిహక్కుల విషయంలో స్త్రీలకు జరుగుతూన్న అన్యాయాలు తొలగించ బడాలి. హిందూమతానికి ఏకపత్నీవ్రతం ఆదర్శం. ఆ ఆదర్శసిద్ధికే ఈ బిల్లు.

"స్త్రీలకు పురుషులతోపాటు సమాన ప్రతిపత్తి కలిగించేందుకై విడాకులు ఇచ్చే అవకాశం వుండాలి. దంపతులలో ఒకరు కుష్ఠువంటి భయంకర వ్యాధిపీడితు లయినా, అవినీతి ప్రవర్తన కలిగినవార యినా విడాకులకు అవకాశం కలిగించ బడాలి."

రైతు నాయకురాలిపై నిషేధాజ్ఞ

బొంబాయి, ఫిబ్రవరి 14

థానాజిల్లా కిసాన్ నాయకురాలైన శ్రీమతి గోదావరి పెరులేకర్‌ను విన్న పాయంకాలంనుండి డిటెన్షనునుండి విడిచి పెట్టారు. ఆమెను థానాజిల్లాలో అడుగు పెట్టకూడదని నిషేధిస్తూ వెంటనే ఆజ్ఞ లందించారు.

ఈమెను ఫిబ్రవరి 6 వ తేదీన జిల్లా మాజిస్ట్రేటు ఆజ్ఞప్రకారం అరెస్టుచేసి డిటెయిన్‌చేశారు.

చిన్న కథ ★ ★ ★ ★

మిత్రులెవరో, శత్రులెవరో

— పి. లక్ష్మీకాంత మోహన్

యీజన్మామిక దుర్లభమురా వోరి
సాజ్జన్మా సాహకార నద్గురు నీగన్న
నరజన్మామిక దుర్లభమురా ॥యీ॥

బయట మంచంమీద పడుకొని. చీకట్లోగుండా చుక్కల్నిచూస్తూ. పైరు గాలికి పదం పాడుతున్నాడు అంజయ్య తండ్రి. యేవేవో మాటలూ, కేకలూ, యెడ్లగంటల గణగణలూ అన్నీ పైరు గాలి తనతోపాటు మోసుకొచ్చి తాతయ్య చెవివద్ద ఖయ్యమని రవజ పెడు తున్నాయి. అయినా విశ్రాంతగా వేదాం తంలో మునిగిపోయే డాయన.

యింట్లో యింకో రకంగావుంది.

"యెందుకనుకోటం !" చేతుల సం దున తలపెట్టుకొని దిగుల్తోనూ, నీరసం తోనూ మంచం మీదినుంచి అన్నాడు అంజయ్య. వోడిపోయిన కోడిపుంజు యొక్క కడుపుమంటా, నిస్సహాయతా, ఆ యెర్రని కాంతిని చిమ్మే ఆ దీపపు వెల్తుర్లో, అతని ముఖంలో కనబడు తున్నాయి.

"యింతకి నువ్వుచేశావు; నువ్వూ.." కాస్సేపైనాక యీ మాట అన్నాడు. యెదురుగావున్న మట్టిగోడలు యేదో చెప్పబోయి వూరుకున్నాయి.

"వో నారాయణమూర్తీ ! భగవం తుడా ! నేనేమీ యెరుగను. ఎ....ర....గ ....ను" అని అంజయ్య భార్యా రాజమ్మ అనుకొంది. మొఖమూటానికిపోయి, దెబ్బతిన్న అమాయక రైతు మనస్తత్వం ఆమెను ఆవరించివుంది.

"అయాల నువ్వుగిని అడ్డం రాక పోతే...." పళ్ళునూరి, మంచం పట్టె మీద గుద్ది, చెడామడా బూతులు తిట్టేడు తమ్ముడైన సీతయ్యని.

"లం....జ....ముండా !" వున్న కోపాన్ని రాజమ్మమీద కక్కేడు. పురిటి మంచంమీద చంటిబిడ్డ కెవ్వుమనింది; లోపలకొచ్చిన గాలికి దీపం చురచుర మని మళ్ళీ నిలత్రొక్కుని ఆ యింటి హారికప్పువంక చూడసాగింది.

బయటి మంచంమీద ముసలాయన యిది విని పరాకుగా పాట ఆపేడు. "యీ ముసలితనంలో వన్నెవరూ లెక్క చెయ్యరు. అయినా నాకెందుకు ? నలు గురు కొడుకులదగ్గిరా మూడేసి నెల్లు వుండి యింత ముద్ద తినేవాణ్ని. ఏమంటే యెవరికి కోపమొస్తుందో; కాని కాలం !" అని అనుకొని, గొంతు సవరించి మళ్ళీ పాటను అందుకొన్నాడు.

యింతకీ ఆ తప్పు యెవరిదో ఆ ఆలు మగళ్ళిద్దరికీ అర్థం కాలేదు. కాని మగా ళ్ళందరికీ ఆచారమైన ధోరణిలో "నీదే" నని భార్యనన్నాడు అంజయ్య. ఆడ వారికి సహజమైనరీతిలో "నాదే కాక పోవచ్చు"ననుకొంది రాజమ్మ.

"మాయదెలియక జీవ గోయిలో బడిఏవు
మంచిమాటలు వినుము రా జీవా
మోసపెట్టో తెలియరా"

వణికే బొంగుర గొంతుకతో తండ్రి పాడుతున్న యీపాట యింట్లోకి దూసు కొచ్చి అంజయ్య హృదయానికి తగి లింది. సముద్రపోటుని కెరటానికిమల్లే ఉచ్చరపడి భార్యనీ, తమ్ముణ్నీ బూతులు తిట్టినందుకు నొచ్చుకున్నాడు అంజయ్య. చలిలో వుండుకుమల్లే ఉండే ఆ బాధని అణిచేందుకు పళ్ళు బిగ బట్టి హుస్సునని గాలివిడిచి లేచి బయటి కొచ్చాడు.

అంజయ్య ఆ నలుగురన్నదమ్ముల్లోకి పెద్దవాడు. సీతయ్య రెండోవాడు చిన్న వాళ్ళయిన మిగతా యిద్దరూ నొకమోతు బరి ఆసామీవద్ద పెద్దకమతం చేస్తు న్నారు. అంజయ్యా. సీతయ్యలు నాగలి పట్టుకొని వేలుకాడుతున్నారు.

'కాలం దొర్లుకొచ్చి, పూర్వజన్మంలో యేనాడో చేసుకొన్న పాపంమూలాన పోయిందిపోగా' తలా అరెకరం పొలమూ స్థిరాస్తి మిగిలింది.

పోతే, అడుగడుక్కీ నొకర్నొకరు సాధించుకొంటూ ఉండే భార్యలూ, రెయ్యింబగులు 'రమద్దూళి' చేసేపిల్లలూ, కోట్ను 'బీదలకొంపల్ని సుఖవంతం' చేసే ఈగలూ, దోమలూ — చరాస్తి ఉన్నాయి వారికి.

పెద్దవాళ్ళిద్దరూ యేదో ఇంత కొంద్రను వో ఆయ్యదగ్గర కవులకు తీసు కొని 'ఆ పరమాత్ముడి దయవల్ల' కడుపు నిండా కారపుకూడు తింటూ బతుకు తున్నారు. శరీరాన్ని ముక్కలుగా నరికి పొలంలో పోగుపెట్టినా 'సీతాపతీ దాపే గతి' లాగా నడుస్తోంది జీవితం. అందుకనే గామాలు 'గ్రేంధీగారు' బీదల కొంపలూ, జీవితాలూ సుఖంగా వుంటా యంటూ 'కోమిటాయన' కొచ్చే పత్రి కలో రాస్తూవుంటారు'

వీరు మగతాకు తీసుకొన్న పొలంలో యెండుగడ్డి, జనపమోళ్ళు, తెగులుతగి లిన జొన్నచొప్ప తప్పితే యేమీ మిగ లదు. వొకోక్కయేట పచ్చగడ్డిగూడా మొలవకుండా, ఆకాశంవేపు మొఖంపెట్టి ఆలోచిస్తూన్న మట్టిగడ్డలు తప్పితే యేమీ కనపడవు. దానికి అందిగా యేదెనిమిది బస్తాల కవులు బాకీమిగులు తుంది.

అదేనూ 'నీయమ్మకడుపు బంగారం గానూ' ఎక్కడ్డించి పూడిపడుతున్నారో యేమో, ప్రతివాడూ ఆ పొలాలకే యెగ బడతారు తీపనీటికి చేపలకిమల్లే; ఇంతకి ఆ పంతులన్నట్లు యిదేదో వినాశనానికే వచ్చింది.

ఆ యిద్దరూ ఆసామీలకు బాకీపడ్డారు కవులు చెల్లించుకోలేక. రానురాను, తిరపతి కొండమీద బొచ్చుకుమల్లే కవులు పెరిగింద గాని, తగ్గలేదు. దానికితోడు గుడ్డకి గోశకి, నూనెకి (అదైనా ఇప్పుడు దొరకటం లేదనుకోండి) దాకలికి, మంగలికి, పొయ్యిలోకి, బొచ్చెలోకి, పిల్లల పెళ్ళికి — యిష్ — వుద్యోగస్తులజేబు ల్లోకి — డబ్బు కావద్దా ? చిటుకులో ఆముదపు చెట్టును పురుగుతినేసినట్లు, వీరిద్దరి కొంపలూ మగతాలకీ గుల్ల అయ్యాయి.

ఇంతవరకూ వొకరిపొలానికొకరు పోటీపోలేదు వారిద్దరూ. కాని సంసా రపు బాదరబందీ పెరిగినకొద్దీ, సీదు లాగే గోవును 'నెగిడి' చుట్టపేసి రక్తం పీల్చినట్లు, బాకీలుదట్టేసినకొద్దీ నొకరి కొకరు దూరమై పోసాగారు. అన్న దమ్ములనే భావం పోతూ 'యెవడికర్మ వాడిది. అన్నయేంటి, తమ్ముడేంటి?' అనే సిద్ధాంతాని కొచ్చారు. కాని హృద యంలోని రక్తం మాత్రం 'మనమంతా వొకటి. వొకటే' అంటూన్నది.

ఇప్పుడు భూస్వామిఐన బాపయ్య పొలం మక్తాకు తీసుకోవాలని యిద్ద రికీ వుంది.

"బాపయ్యగారు బిడ్డిగల మడిసి. నేనంటే యెంతో యిపిగావుంటాడు. మాటదక్కిస్తాడు. అదీనూ యిదివరకి బస్తా రొండున్నర అమ్మినప్పుడు మా పొలాన్ని ఆయనే కొను క్కొని రచ్చించాడు. లేకపోతే ; ఇప్పుడు నేను ఆయనకి కొంత బాకీ వుండాను. నోటు తిరగరాయించుకోటం తప్పితేపాపం బాకీ అడిగి యెరగడు అట్టాంటాయన నాకు పొలం యివ్వ కుండా వుంటాడా ? సరే వెళ్తాను. ఆపైన దేవుడిదయ !" అని అంజయ్య అనుకొన్నాడు

"ఆయనా ? ఆయనకేం ? యివ్వా లంటే యివ్వనూయిస్తాడు. లేదంటే లేదనీఅంటాడు. అందుకనే వూరికి ధనికుడూ వుప్పుచేపకి కారమూ వుండా లన్నారు. నేనంటే ఆయన చాలాదయగా వుంటాడు. నాస్థితినిజూసి బాపయ్యగారు నాకు...." అని సీతయ్య ఆలోచించాడు.

కాని బాపయ్యగారి పొలం అడ గటం కోసం వొకరు పోతున్నారని యింకోరికి తెలీదు. 'అన్నదమ్ములైతే మాత్రమేం ? యీ కాలంలో తనని తాను నమ్మటానికే వీల్లేదు.'

ముందు అంజయ్య పోయాడు. తెల్ల మీసాలగుండా, బెత్తవాని గాలం నవ్వి నట్లు నవ్వి, ఆహ్వానించి, కూచోబెట్టి. బాపయ్య యిలాఅన్నాడు : "అవునోయ్. అడుగుతున్నారు. పదిహేను బస్తాలకి. మరి నువ్వు...."

అంజయ్యగుండె మోకాళ్ళకిందకి దిగింది. "బాగా పనిచేస్తానేగాని అది పుట్టికంటే యెక్కువ పండదు. పదిహే నిస్తానన్న ముండాకొడుకెవడంట. సరే. తప్పుతుందీ ? నాలుగు గింజలన్నా మిగ లకపోతయ్యా ?" అనుకొని తాను పదహారు బస్తాలిస్తానన్నాడు అంజయ్య.

"యెల్లుండిరా ; ఆలోచిద్దాం" అన్నాడు బాపయ్య.

తర్వాత యెవ్వరికీ అవుపించకుండా సీతయ్య వచ్చాడు. అదే మర్యాద జరి గింది (కొంచెం యెక్కువగానే)

"....అయితే దున్నపోతుకి గడ్డిపర కలన్నా మిగలకపోతయ్యా ? సరే కానీ ..." అనుకొని పదిహేడు బస్తాల న్నాడు సీతయ్య. తన తాత ముత్తాల నాటినుంచీ భూమిని నమ్ముకొన్నారు. నమ్ముకున్నందుకు యింతతింటున్నారు యిప్పుడు యింకోపనికి పోవటం యెందుకూ ?

ఆఖరికి ఆ అన్నదమ్ములిద్దరికీ ఇవ్వకుండా యింకోరికి పద్దెనిమిది బస్తాల కవులికి యిచ్చాడు ఆ పొలాన్ని బాపయ్య.

వొకరికి తెలీకుండా యింకోరు ఆ పొలం కోసమే పోయినసంగతి యిద్దరూ తెల్సికొన్నారు. పళ్ళు కొరుక్కున్నారు.

"నీమూలంగానే యింతవచ్చింది. లేకపోతే నాకుగాకుండా యింకోరికి బాపయ్యబాబు భూమి యిచ్చేవాడా ?" అన్నాడు అంజయ్య.

"నువ్వు గాదంటరా చేసిందీ ; నా పిల్లల నోటికాడ కూడు కొట్టెయ్య టానికి బయలుదేరా ; నా అన్ననా నువ్వూ ?" సీతయ్య యెదిరించాడు. తర్వాత కీసర బాసరగా తిట్టుకొన్నారు. ఆడవాళ్ళు గూడా యేమీ వెనకపడలేదు. యేనాడో చచ్చిపోయిన వాళ్ళనీ, బతి కున్న చుట్టాలనీ వొకరివైపు వాళ్ళ నొకరు దుమ్మెత్తిపోసి, మెటికలువిరిచి, పేడకళ్ళాపి చల్లుకున్నారు.

"నా మాట యెవుళ్ళూ లెక్క చెయ్యరు" అని ముసలాయన దేవుణ్ణీ, దెయ్యాన్నీ తిట్టుకొంటూ, యిదేమీ పట్టించుకోకండా చావిట్లో కూచున్నాడు.

చివరకి ఆగలేక అంజయ్య గొడ్డలి పట్టుకొచ్చారు. సీతయ్య గునపం పట్టు కొచ్చారు. ఎవరన్నా అడ్డంవస్తూంటే, ఆ వచ్చినకొందీ కొత్త వుత్సాహంతో ధైర్యంతో నరుక్కునేంత పనిచేశారు. ఆఖరికి రాజమ్మ భర్తని వాటేసుకొని లాక్కుపోయింది.

అప్పుడు యిద్దరికీ 'కోరట్టు' కెక్కా లన్నంత కోపంవచ్చింది, డబ్బులేనందు వల్ల ఎవరికివారు వూరుకున్నారు. లేకపోతే అంతు తేల్చుకునేవాళ్ళే

ఆయేటినించీ అంజయ్య మనస్సు చెడిపోయింది. తమ్ముడు ద్రోహంచేశా డనే కోపం కడుపుమంటా యెక్కు వయ్యాయి. ఇందుకుతోడు ఆడపిల్లల పెళ్ళికాలేదు.

మరుసటేడు యిదివరకు చేస్తూన్న పొలంలోంచి ఆసామి వెళ్ళగొట్టాడు. ఎటుచూచినా బీదరికం ; దరిద్రం ;; గర్భ దరిద్రం ;;; చుట్టూవున్న గాలీ, పూరి కొంపా, వూళ్ళో జనమూ, యింట్లో మూకా "దరిద్రం ; దరిద్రం" అని మ్రోతపెడుతున్నాయి.

"ఇంతకీ నువ్వుచేశావు నువ్వూ...." తన నిస్సహాయతని అణచడంకోసం రాజమ్మని యెప్పుడూ యిదే మాట అనే వాడు.

వొకనాడు బాగా పొద్దెక్కిం తర్వాత యింటికొచ్చాడు.

"నా పిల్లల పెళ్ళికాపోతే యీ ఎద వలకెందుకూ ? యీళ్ళని చెయ్యమని ఏడిశానా ? ఆ దేముడుముండాకొడుక్కి యేం అన్యాయంచేశాను ఇట్లా ఏడిపిచ్చ టానికి ? యెవరిదాకో యెందుకు ? యీడు - నా తమ్ముడు - యేంజేశాడు ? వెధవ ; అంటముండ ; వీడిని నరికి వుప్పుపాతరేయ్యాలి. ముండా ; నా కొంప తీశావు. అయాల నువ్వు అడ్డం రాకపోతే...." మంచమీదనించి లేచి రాజమ్మ తలమీద గుద్దేడు అంజయ్య. యింట్లో పిల్లలంతా గొల్లుమన్నారు; మంచంమీద చంటిబిడ్డ కేరుమంది.

వెంటనే అంజయ్యకేదో బాణంలాగా గుచ్చుకొంది. తన జీవితంలో ఎప్పుడూ భార్యని కొట్టలేదు. నలుగురినోళ్ళల్లోను పడలేదు. వేలుపెట్టి చూపించుకోలేదు. రానున్న అవమానాన్ని తల్చుకొని, చేసినపనిని చూసీ, చుట్టూవున్న దరి ద్రాన్నిచూసీ అంజయ్య తీవ్రమైనబాధతో కళ్ళు మూసుకొని, హుస్సుమని గాలివిడి చాడు ఆ గాలిలోనే ఆ బాధ పోతుంద న్నట్లుగా. వొక్కసారిగా సీతయ్యా. పోయిన తన ఆస్తీ. లాక్కోబడిన మక్తాపొలం, పెళ్ళికాని పిల్లలూ, ఖాళీగా వున్నపొయ్యీ. వెక్కిరిస్తూన్న జనమూ అతని మనస్సులో కనుపించారు. మంచానికడ్డంగా విరగదీసుకొని పడి పోయాడు.

అంతేమరి. ఆమంచంమీద లేవలేదు. కొండలాంటి శరీరం కరిగిపోయింది. నల్లని కాంతమైన కళ్ళు లోపలికి తోడుకు పోయాయి. బయటకువికిన ఎముకలమీద కప్పబడిన చర్మం తెల్లని పొలుసుల్ని వదులుతూంది. ఆజాను బాహుడైన అంజయ్య యెండి పడిపో యిన నారింజ చెట్టులాగా వున్నాడు. తోటి "కూటికిలేని జనం" తప్పితే యే ఆసామీ యీతని ముఖం చూళ్లేదు.

రాత్రిపూట యేదో కలవరించేవాడు. మంచంపట్టెను బాది, నొప్పితో మూల్గే వాడు. తనతోపాటు అందర్నీ తిట్టేవాడు. యిప్పుడు అంజయ్యదృష్టిలో అంతా శత్రువులే. యీ మనుషుల్ని, యిళ్ళని— సర్వాన్నీ—అగ్గిని మంటలోవదేసి బిగ్గ రగా అరవాలని కోరికగా, బాధగావుంది అతనికి.

యింత జరుగుతున్నా సీతయ్య తన అన్నని చూట్టానికి రాలేదు. లోపల వున్న సోదరభావం అనేది నొప్పి పుట్టి స్తోంది. దానిపైనవున్న అభిమానం. నేను అనేది యెదిరించుతూంది. అన్న ఐతే మాత్రం తనకి శత్రువుకాదా ? యీ రెంటిమధ్యా కొంతకాలం నలిగేడు సీతయ్య.

ఆఖరికి మానవత్వం జయించింది. వొకనాడు సీతయ్య, అన్న యింటికి బయలుదేరి వస్తూన్నాడు. త్రోవలో పల్లెని విచారపు ముఖంతో బాపయ్య యెదురయ్యాడు. బాపయ్యకి భయంగా వుంది. బతుకుతాడో బతకడో అంజయ్య, తన....? యిద్దరూ కలిసి ఆ ఇంటిముందు కొచ్చారు. ఇద్దరిగుండెలూ టపటపా కొట్టుకున్నాయి. ముందుగా బాపయ్య లోపలికి పోయాడు.

కూచోమన్న పీటమీద కూచోకుండా అంజయ్య మంచంవద్ద కూడుని "అంజయ్యా ! నా కివ్వాల్సిన బాకీ, నా బాకీసంగతేంటి ?" అని బాపయ్య గొంత్రెమీద కార్చే కరుణా రసాన్ని కార్చుతూ అన్నాడు బాపయ్య.

(మిగతా 10 వ పేజీలో)

ఎవడు పగవాడు?

"ప్రత్తిపాటి"

నేనుకాదు - నేనుకాదు
నేనుకాదు పగవాడివి.
అమ్మను బందిగత్రోసి
చెమ్మగిలిన వయనాలపై
ఉమ్మిడి అవమానించిన
హూణపురుగె మనశత్రువు.

నేనుకాదు - నేనుకాదు
నేనుకాదు నీవిరోధి :
పసిపాపల పలుకులతో
పడతుల చిరునవ్వులతో
పంటపొలాల పాటలతో
వికసించిన భరతభువిని
వల్లకాటి ముట్టజేసిన
పరాయి దేశపు పెరవాడే
నీశత్రువు - నాశత్రువు.

ఇంటిపోరు పెరవాడికి
వెలితి విస్తుందన్నా ;
కంటనీరు పెట్టి తల్లి
మంటపడు తుందన్నా ;
చిమ్మూర్ ఆష్టీలల్లో
చెల్లెలి అవమానాలకు
తల్లకట్టి నీటిధార తడిసిన
ఈనేలంతరుధి రాసైన లేదన్నా ;
పగవాడితో పొందు పనికిరాదన్నా ;
నీవారితో పోరు విలువలేదన్నా ;

మరచిపోకు. మరచిపోకు
మణిపురాని నందిపాటి పోరాటం ;
అమరజీవి హనుమంతుని
సమాధి స్వాతంత్ర్య గీతం ;
వరిసంధుల గుండెలనియ
విజృంభించిన వీరవరుల
ఉరికంబపు ఆదేశం ;
పారతంత్ర్య పరిభవాగ్ని
పొగలి క్రాగుతుందన్నా ;
జాతి పరాభవం
ప్రతీకారానికి ఘోషపెడుతుందన్నా ;

ఉక్కుపుచ్చుల మనముశక్తి
ముక్కలు చేయాలంటు
కుట్రచేయు నీచుల
మట్టగించ వలెనన్నా ;
ముందువిలిచి మమ్మునడుపు
మానుమాను పొత్తుమాను
దేశదాస్య కారకులతో.

కలిసిపోరి గెలిచిస్వేచ్ఛ
ఏలిపికొందం మనదు పేరు:
మానుమాను తగువుమాను
తమ్ములతో తల్లికన్న బిడ్డలతో.

నేనుకాదు - నేనుకాదు
నేనుకాదు పగవాడివి.

పెద్దఉద్యోగుల (గెజెటెడ్) అనవసరఖర్చులు తగ్గాలి

చిన్న ఉద్యోగుల (నాన్‌గెజెటెడ్) జీతాలను పెంచాలి

నాన్‌గెజెటెడ్ ఉద్యోగులు తమ జీతాలు చాల తక్కువగా ఉన్నవనీ, జీవితపరిమాణం విపరీతంగా పెరుగుతున్న ఈ రోజుల్లో ఆ స్వల్పజీతాలతో జీవించడం దుర్లభమవుతున్నదనీ, తమ శక్తికి సరిపోయేవిధంగా జీతాలు పెంచమనీ చాలా కాలంనుండి ఆందోళన చేస్తూ, న్యాయం కలగజేయకపోతే ప్రత్యక్ష చర్యకును పూనుకోవలసి వస్తుందని ప్రకటించారు. మద్రాసు మంత్రివర్గం వారి పరిస్థితులను సుహృద్భావంతో ఆలోచించుతామని వాగ్దానం చేయుటచే, తాత్కాలికంగా చేసిన పెంపుదల చాల అసంతృప్తికరంగా ఉన్నప్పటికీ, వారు ప్రత్యక్షచర్యను వాయిదా వేశారు. మద్రాసు మంత్రివర్గం నాన్‌గెజెటెడ్ ఉద్యోగుల కొత్తజీతాల స్కేళ్ళను గూర్చిన ప్రకటన కొద్ది రోజులక్రితమే చేసింది. వారిఆశలు అడియాశలయ్యాయి. వారి జీతాలు నామమాత్రంగానే పెంచబడినాయి. అప్పరు డివిజను గుమాస్తాలకు కొంతవరకు న్యాయం జరిగినా, లోయరుడివిజను గుమాస్తాలు, బంట్రోతులు, ఎలిమెంటరీస్కూళ్ళ ఉపాధ్యాయులు, వద్పులు, కాంపౌండర్లు, పోలీసు కానిస్టేబుళ్ళు, డ్రైవర్లు మొదలైన సామాన్య ఉద్యోగుల స్థితి ఏమీ బాగుపడలేదు. వారి జీతాలు నామమాత్రంగానే పెంచబడినవి.

ప్రాథమికోపాధ్యాయునికి నెలకు 8 రూపాయలు

	పూర్వపు కనీసజీతం	ఇప్పటి కనీసజీతం
ఎయిడెడ్‌స్కూల్లో ట్రైనింగుపొందని లోయరుగ్రేడు ఉపాధ్యాయునికి	రు 5	రు 8
ట్రైనింగుపొందిన లోయర్‌గ్రేడ్ ఉపాధ్యాయునికి	9	15
అన్ని ఆఫీసుల్లోను బంట్రోతులకు	12	16
డ్రైవర్లకు	16	20
పోలీసుకానిస్టేబుళ్ళకు	16	25
మంత్రసానులు	25	40
కాంపౌండర్లు	28	35
ఫారెస్టుగార్డ్సు	15	20

పైవి మచ్చుకు మాత్రమే చూపిస్తాను. ప్రతి ప్రభుత్వ డిపార్టుమెంటులోనూ నాన్‌గెజెటెడ్ ఉద్యోగులలో అందరికన్న దిగువవారి స్థితి పైవిధంగానే ఉంది. గ్రామోద్యోగులకు యిదివరకు పెంపకరీగా అదికంగా ఇస్తున్న పెంపుదలను తీసివేశారు.

డబ్బు లేదనేసాకు

ఇప్పటికే నాన్‌గెజెటెడు ఉద్యోగుల జీతంక్రింద సంవత్సరానికి 897 లక్షల రూపాయలు, గ్రామోద్యోగుల జీతాలకు 135 లక్షలు, జిల్లాబోర్డు మునిసిపలు ప్రైవేటు పాఠశాలలక్రింద 808 లక్షలు, ఖర్చుపెడుతోందనీ, అధిక ధరల అలవెన్సులక్రింద ప్రభుత్వోద్యోగులకు 448 లక్షలు, జిల్లాబోర్డు మునిసిపలు ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులకు 100 లక్షలు ఖర్చుపెడుతోందనీ ప్రభుత్వం ప్రకటించింది.

అంతేగాక ప్రస్తుతం జీతాలహెచ్చింపు మూలంగా ఈ సంవత్సరానికి 170 లక్షలు అదనంగా ఖర్చు అవుతుందని ప్రకటించింది. ఇప్పటికే ఇంత ఖర్చు పెడుతోంది గనుకనూ, కేంద్ర ప్రభుత్వంచే ప్రభుత్వోద్యోగుల జీతాల నిర్ణయంకోసం నియమింపబడిన 'పేకమీషను' ఇంతకన్న ఎక్కువ జీతాలను రికమెండుచేసినా దాన్ని ఖాతరుచేయరట.

మంత్రివర్గం మారినా, పెద్ద మార్పేమీ లేదు

ఎన్నికలలో ప్రజలకు మేలుచేస్తామని వాగ్దానాలుచేసి మంత్రివర్గం స్వీకరించి, ప్రకాశం పంతులుగారు చేసినదేమిటి? ధరలు పెరిగినవని చెప్పుతూ తమ జీతాలను 1500 రూపాయలకు పెంచుకొన్న మంత్రులు ఎలిమెంటరీ స్కూలు ఉపాధ్యాయునికి నెలకు 8 రూపాయలతోనూ బంట్రోతును రు16తోనూ గడుపుకోమని ధర్మపన్నాలు చెప్పడం హాస్యాస్పదం. ప్రకాశం పంతులుగారు మిగతా అన్ని విషయాలలోవలెనే ఈవిషయంలోగూడ పూర్వప్రభుత్వపు అడుగుజాడల్లోనే నడుస్తున్నారు. తిండిలేక మలమల మాడుతున్న ఈ చిన్న ఉద్యోగులకు అర్వాయిజర్లవలెనే డబ్బు లేదనేసాకు చూపించుతున్నారు.

ప్రభుత్వోద్యోగులకు మొత్తం రు 1110 లక్షల రూపాయలు జీతంక్రింద ఇస్తున్నామంటేదీన్నిస్థూలదృష్టితో జూస్తే జీతాలక్రింద చాల మొత్తమిస్తున్నట్లుగానే కన్పిస్తుంది. కాని దీన్ని మనం సూక్ష్మదృష్టితో పరిశీలించితే, దీనిలోని బూటకం బట్టబయలవుతుంది. మనం పరిశీలించాలిసిన విషయాలు రెండు. మొదటిది, పై మొత్తం ఏవిధంగా పంపకం జరుగుతూఉంది? చిన్న ఉద్యోగులకేమైనా న్యాయం జరుగుతోందా? రెండవది: ఇదివరకు మొత్తం ప్రభుత్వాదాయం ఎంత? ఇప్పుడెంత? అప్పుడు ఆ ఆదాయంలో జీతాలు ఎన్నోవంతు? ఇప్పుడు ఎన్నోవంతు?

పెద్ద వుద్యోగులకు వేలు, చిన్న వుద్యోగులకు పదులు

మద్రాసు గవర్నరుకు సంవత్సరానికి జీతాలు అలవెన్సులు అన్నీకలిపి రు. 11 లక్షలు. అందులో ఆయన కుక్కలు, కోళ్లు మొదలైనవాటి పెంపకానికి ఖర్చు సంవత్సరానికి 63 వేల రూపాయలు.

ఇక గెజెటెడ్ ఉద్యోగులకు అలవెన్సులుగాక నెలజీతాలు మాత్రమే—

చీఫ్‌సెక్రటరీకి	రు 3750
ఇతర సెక్రటరీలకు	2100నుండి3750వ॥
జిల్లాకలెక్టర్లకు	800 — 2000 ,,
ఇన్‌స్పెక్టరు జనరల్ ఆఫ్ పోలీసు	2500 — 3000 ,,
డిప్యూటీ ఐ. జి.	1900 — 2150 ,,
జిల్లాపోలీసు సూపరింటెండెంటు	650 — 1450 ,,
డిప్యూటీ సూపరింటెండెంటు	250 — 600 ,,
రాష్ట్రవిద్యాశాఖాధికారి (డి. పి. ఐ)	2500 — 3000 ,,
జిల్లావిద్యాశాఖాధికారి (డి. ఇ. ఒ.)	200 — 700 ,,
రాష్ట్ర ఆరోగ్యశాఖాధికారి(డి. పి. హెచ్.)	2100
సర్జన్ జనరలు	3000
జిల్లామెడికల్‌ఆఫీసరు (డి. ఎం. ఒ.)	1250 — 1700 ,,
మద్రాసు హైకోర్టు చీఫ్ జడ్జి	5000
ఇతర జడ్జీలు	4000
జిల్లా జడ్జీ	1350 — 3000 ..

పై అంకెలు ఒక్కసారి పరికించితే, పెద్దఉద్యోగులు ఒక్కొక్కరూ ప్రజల కష్టార్జితాన్ని ఎలా దిగమింగుతున్నారో బోధపడుతుంది. ఇక గవర్నరు విషయం చెప్పనే అక్కరలేదు. చిన్న ఉద్యోగి అతని వేటకుక్క ఖరీదు చేయడు. పెద్దఉద్యోగులు మొత్తం ఉద్యోగులలో 100 కి 1 రు గూడలేరు. వారు మొత్తం పాతజీతాల బిల్లు 897 లక్షల రూపాయలలో 189 లక్షల రూపాయలు గుటకాయస్వహా చేస్తున్నారు. మిగిలిన 100 కి 99 మందికి పైగాఉన్న చిన్నఉద్యోగులకు (గ్రామోద్యోగులతో సహా) మిగతా 708 లక్షలు మాత్రమే.

పోనీ ఈ పెద్ద ఉద్యోగులంతా పెద్ద విద్యాధికులు గనుక వారికి అంతంత జీతాలు ఇయ్యాల్సివస్తుందని అనుకుందామా అంటే, వీరే స్వంతవృత్తిచేసుకుంటే వీరికిచ్చే జీతాలలో 10 వ వంతు విలువగూడ జేయరు. వీరికన్న ఎక్కువ విద్యావంతులు శక్తిసామర్థ్యంగలవారు నేడు ఎందరో రు 100 గతిలేక అలమటిస్తున్నారు. అయితే వీరికి యింత ఎక్కువ జీతాలు ఎందుకు? వీరు బ్రిటిష్ సామ్రాజ్యవాదుల నమ్మిన బంటులు. వీరిలో 100 కి 90 మంది ఐ. సి. యస్. ఐ. పి. యస్. ఉద్యోగులు. వీరిలో చాల మంది ఇంగ్లీషువాళ్ళుగూడ ఉన్నారు. బ్రిటిష్‌సామ్రాజ్యవాదులు భారతదేశంలో తమ పెత్తనం కాపాడుకోడానికి ఈ రెండు సర్వీసులను సృష్టించారు. వీరికి శిక్షణ ఇంగ్లండులో ఇయ్య బడుతుంది వీరిని ఉద్యోగాలల్లో ఉంచడంగాని, తీసివేయడంగాని ఓవరకు పైప్రాయిచేతుల్లో కూడలేదు. వీరి విషయమంతా ఇంగ్లండులోఉన్న ఇండియామంత్రే చూస్తాడు. వీరిలో భారతీయులున్నాకూ దావారా విషయం మరచిపోయారు. ఇంతవరకూ భారత స్వాతంత్ర్య ఉద్యమాలనుఎన్నింటినో దారుణంగా వారుఅణచారు. వారి సామ్రాజ్యానికి వీరు పునాది అగుటవల్లనే బ్రిటిషు సామ్రాజ్యవాదులు ఈ సర్వీసులను, తాత్కాలిక ప్రభుత్వం ఎంత వత్తిడిచేస్తున్నా, భారతప్రభుత్వం క్రిందికిమార్చ నిరాకరిస్తున్నారు.

అంతేగాక సామ్రాజ్యవాద ప్రభుత్వయంత్రంలో, కులాసాగా వేటకుక్కలను తీసుకొని షికార్లుగొట్టే అనవసరమైన పెద్దఉద్యోగులు చాలామంది ఉన్నారు.

క్రింద గుమస్తాలు బంట్రోతులు విధి విరామం లేకుండాపనిచేస్తూ, పనిఎక్కువ అయి క్రుంగి కృశించిపోయే వారెక్కువ ఉన్నారు.

మన ప్రజలకు ఏమైనా మేలుజరగాలంటేనూ, చిన్న ఉద్యోగులస్థితి బాగుపడాలంటేనూ, అనవసరమైన ఉద్యోగాలు రద్దుచేయాలి, పెద్ద ఉద్యోగుల జీతాలు బాగాతగ్గించి వేయాలి.

ప్రభుత్వాదాయం పెరిగినా చిన్న ఉద్యోగుల జీతాలు మాత్రం అలాగే ఉన్నవి

యుద్ధానికి పూర్వం 1938—39 సంవత్సరంలో మద్రాసు రాష్ట్రంయొక్క మొత్తం ఆదాయం 1613 లక్షల రూపాయలు. 1945—46 సంవత్సరానికి 4800 లక్షల వరకు పెరిగింది. అంటే షుమారు 3 రెట్లు పెరిగింది. జీవితపరిమాణం గూడ ప్రభుత్వ లెక్కల ప్రకారమే 3 రెట్లకుపైగా పెరిగింది. కాని చిన్న ఉద్యోగుల జీతాలు ఏమాత్రం పెరగలేదు. దాని జీతాల మాట అటుంచి, అధికధరల అలవెన్సు అయినా ఎంత పెరిగిందో చూదాం. మొదట నెలకు 4, తర్వాత 8, 12, ఈమధ్యనే రు 16 వరకు పెంచబడింది. ప్రభుత్వం కార్మికులకు అధిక ధరల అలవెన్సును నిర్ణయించడానికి యుద్ధకాలంలో వేసిన గ్రేడీ, రావుకమిటీల ప్రకారమే, అయినప్పటికీ రు 40 పైగా అధికధరల అలవెన్సుఈయాలి. అప్పటికీ ఇప్పటికీ జీవిత పరిమాణం నానాటికీ పెరుగుతూ ఉందేగాని, తగ్గడంలేదు.

పైగా యీ ప్రభుత్వోద్యోగులలో ప్రభుత్వంయొక్క సాధారణ పరిపాలనను సాగించే వాళ్ళేగాక, ప్రజల కవుసరమైన వైద్యవిద్య వ్యవసాయం మొదలైన అనేక శాఖలున్నవి. ఈ పరిస్థితులలో 1110 లక్షల రూపాయలు ఉద్యోగుల జీతాలక్రింద ఖర్చుపెట్టడం ఏమంత గొప్పవిషయం గాదు.

పరిష్కారమార్గం

చిన్న ఉద్యోగుల స్థితిని బాగుచేయాలంటే మొట్టమొదటిది గవర్నరుక్రింద అయ్యే దుబారా ఖర్చు అంతా పూర్తిగా తగ్గించివేయాలి. పెద్ద ఉద్యోగులలో అనవుసరమైనవారిని తీసివేసి, వాళ్ళ జీతాలు బాగా తగ్గించాలి.

రెండవ విషయం, ప్రకాశం మంత్రివర్గం ఐదరు స్కీములు గ్రామోద్ధరణ స్కీముల పేరుతో కోట్ల రూపాయలు ఖర్చుపెట్టేదానికన్న పరిశ్రమలు అభివృద్ధిచేయాలి.

జమీందారీ విధానాన్ని రద్దుచేసి ఆదాయంతో ప్రాజెక్టులు నిర్మించి రైతుల ఆదాయాన్ని పెంచాలి. పరిశ్రమలను వ్యవసాయాన్ని అభివృద్ధిచేయడంద్వారా దేశంయొక్క మొత్తం ఆదాయాన్ని అభివృద్ధి చేయవచ్చును అంతేగాక షాహుకార్లమీద, పెద్ద భూస్వాముల మీద ఎక్కువ పన్నులు వేయవచ్చును. ఈవిధంగా ఇప్పటికన్న ఎన్నో రెట్లు ఎక్కువ ఆదాయాన్ని ప్రభుత్వం తీయవచ్చు.

పై చెప్పబడిన మార్గాలను అమలు రించినప్పుడు చిన్న ఉద్యోగులకు డబ్బు లేదని చెయిందెయ్యి చూపించనవసరం లేదు. చిన్న ఉద్యోగులందరికి కనీస జీవిత తృప్తిని గల్గించవచ్చును.

చిన్నఉద్యోగుల కర్తవ్యం

ప్రభుత్వయంత్రంలోబడి నలిగిపోతూ దారిద్ర్యాని జీతాలతో జీవితంగడుపుతున్న చిన్నఉద్యోగులొక విషయం గమనించాలి. బీద ప్రజలను లంచాలకోసం పీడించుకుతినే అలవాటు మానాలి. అనాడే 100 కి 90 మంది బీదప్రజలు వారి కష్టాలను గుర్తించి వారి ఉద్యమం పట్ల సానుభూతి ప్రకటించుతారు. ఇంతేగాక, పీడిత ప్రజలైన రైతుకూలీలతో చేయిచేయీ కల్పినప్పుడే వారి కష్టాలు నెరవేరుతాయి.

ప్రజలచే ఎన్నుకోబడిన ప్రకాశం మంత్రివర్గం దురదృష్టవశాత్తు సామ్రాజ్యవాదులు ఎంతోకాలంనుండి మనమీద ప్రయోగించుతున్న 'చీల్చి పరిపాలించటమనే' ఆయుధాన్నే ఉద్యోగులమీదగూడ ప్రయోగించుతోంది. గెజెటెడ్ ఆఫీసర్లు నాన్‌గెజెటెడ్ ఆఫీసర్ల మధ్య పోటీ నాన్‌గెజెటెడ్ ఉద్యోగుల్లో పైవారిని కొంతవరకు తృప్తిపరచి వారిని దోకొట్టి, 8, 12 రు జీతం తీసే క్రింది ఉద్యోగుల మాట తలపెట్టలేదు. ఒక డిపార్టుమెంటు వారికన్న మరొక డిపార్టుమెంటువారికి పక్షపాతంగా ఉన్నట్లు కనబడి, ఒకరికి మరొకరికి పోటీయపెట్టడం, ఈవిధంగా నాన్‌గెజెటెడ్ ఆఫీసర్ల ఉద్యమంలో చీలికలు కల్గించి అణచివేయడమె అసలుఉద్దేశ్యం. అందుచే నాన్‌గెజెటెడ్ ఉద్యోగులందరూ ఐక్యంగా ఉంటేనే

(మిగతా 10 వ పేజీలో)

మీరు విన్నారా?

మద్రాసు గవర్నరు జీతం, అలవెన్సులు మొత్తం సంవత్సరానికి 11,00,000 రూపాయలు

జీతం	రు 1,20,000
గవర్నరు సెక్రెటేరియటుస్టాఫ్	1,40,200
మిలిటరీ ఖర్చులు	1,33,000
గవర్నరు బాడీగార్డు	2,39,000
బాండు	48,900
ప్రయాణ ఖర్చులు	1,41,000
గృహ సామగ్రి వగైరా	41,500
టీ పార్టీల అలవెన్సు	18,000
కుక్కలు, కోళ్ళు వగైరాలకు	63,000
వైద్య సౌకర్యాలకు	43,400
తోట పెంపకానికి	89,300
మొత్తం	రు 10,77,300

కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళిక అమలుజరపమని మా కోరిక

ఆర్డినెన్సులతో అశాంతిపోదు

మదరాసు అసెంబ్లీలో కామ్రేడ్ పిల్లలమర్రి

మద్రాసు, ఫిబ్రవరి 11

మద్రాసు ఆర్డినెన్సును రద్దుచేసి, ఖైదీలను విడుదలచేయాలని కామ్రేడ్ వెంకటేశ్వర్లు తెచ్చిన తీర్మానంపై ఈరోజు అసెంబ్లీలో చర్చ ముగిసింది. కామ్రేడ్ వెంకటేశ్వర్లు చర్చకు సమాధానమిస్తూ నిన్న మొదలుపెట్టిన ఉపన్యాసాన్ని ఈరోజు యిలా కొనసాగించారు:

"కమ్యూనిస్టు పార్టీ ఎన్నడూ హింసను ప్రబోధించలేదు కాంగ్రెస్ ముస్లింలీగులెంతవరకూ అహింసయందు విశ్వాసముంచాయో కమ్యూనిస్టులు కూడ అంతవరకు విశ్వాసముంచుతున్నారు. ఈ విషయాన్ని నేను నిశ్చయంగా, నిస్సందేహంగా చెబుతున్నాను. దేశంలో ఎన్నోచోట్ల అరాచకంతాండవిస్తున్నదని పతేలు చెప్పారు వాటన్నిటికి బాధ్యులు కమ్యూనిస్టులేనా? 1942 లో ఎన్నో ఘటనలు జరిగాయి కాని అహింసా కార్యాలన్నింటికీ కాంగ్రెస్ బాధ్యత వహించలేదు. ఇప్పుడు కమ్యూనిస్టులు కూడా అదేస్థితిలో ఉన్నారు. కాంగ్రెస్‌వాదులు 1942 ఉద్యమవిషయంలో తమ పార్టీ నెలాచూచారో ఆ కొలతబద్దతోనే కమ్యూనిస్టుపార్టీ కార్యకలాపాలను కూడ కొలవమని కోరుతున్నాను

"అసలు కమ్యూనిస్టులమీదనే హింసను ఉపయోగిస్తున్నారు. దొంగ వ్యాపారులు, మిరాసిదారులు దౌర్జన్యం చేస్తున్నారు.

"హింసావాదులంటూ ఇతరులను దూషించడం చాల సులభం. ఉదాహరణకు ఎన్నోఊరులు హింసను రెచ్చగొట్టాయని కాంగ్రెసును, లీగును అనవచ్చు. ముస్లింలీగు ఏర్పరచిన "పోరాటదినం" సంగతి తీసుకోండి ఆరోజున జరిగిన హింసాకృత్యాలన్నింటికి బాధ్యత లీగుపైనే వేస్తారా?

ఆత్మరక్షణ చేసుకోక తప్పదు

"కమ్యూనిస్టులు తమ రోజువారీ కార్యకలాపంలో, కార్మిక, కర్షక సమస్యలపై పనిచేయడంలో ఎన్నడూ హింసను ప్రోత్సహించలేదు. సక్రమ కార్యవిధానంలో నిమగ్నులై పనిచేస్తున్నప్పుడు, దొంగవర్తకుల భూస్వాముల గూండాలు వచ్చి పైబడితే ఆత్మరక్షణకై కమ్యూనిస్టులు వెనుకాడలేదు. తమపైబడినవారిని ఆత్మరక్షణకై ప్రతిఘటించేందుకు కమ్యూనిస్టులు వెనుదీయరు. ఈదృక్పథాన్ని కాంగ్రెసువాదులు కూడా అంగీకరిస్తారు. ఉదాహరణకు మాజీ శాసనసభాధ్యక్షుడు బులుసు సాంబమూర్తిగారు, సముద్రతీరంలో తనపై బడిన రౌడీలను ఒకతూరి చితుకగొట్టి పంపించారు.

కమ్యూనిస్టులపై దౌర్జన్యం

"ఎక్కడెక్కడ కమ్యూనిస్టులు విధ్వంసకు దిగారని ఆరోపిస్తున్నారో అక్కడ నిష్పాక్షిక విచారణ జరిపినట్టయితే ఆ కలహానికి మూలకారణం కమ్యూనిస్టులుకాదని తేలిపోతుంది పోలీసులు వారిపై విరుచుకుపడి నానాభీభ[illegible]

"ఒకచోట జరిగిన సంఘటనను చెబుతున్నాను. అక్కడ శాంతంగా రైతులు సమావేశమై సభ జరుపుకొంటుండగా మిరాశీదారు పంపిన 30 మంది గూండాలు రైతులపైబడి బాదనారంభించారు. ఈ సంఘటన విషయమై అధికారులకు ఫిర్యాదుచేశాము. కాని వారు ఏమీ చర్యతీసుకోలేదు.

దొంగవ్యాపారులను బయలు పరచడంలోను, కర్షకుల హక్కులకై ఆందోళన చేయడంలోను కమ్యూనిస్టులు కేవలం చట్టబద్ధమైన పద్ధతులలోనే పని చేస్తున్నారు. వారిపై దౌర్జన్యం చేసినప్పుడే వారు ప్రతిఘటించడం జరుగుతున్నది. మునుస్వామిపిళ్ళెగారు కమ్యూనిస్టులు సభలు జరుగనీయలేదని ఒక సంఘటనను చెప్పారు. ఎవరికో వ్యతిరేకంగా ఒక ప్రదేశంలో ప్రజలు వ్యతిరేకిస్తున్నారంటే అందుకు కమ్యూనిస్టులపై ఆరోపణ ఎందుకుచేయాలి? ప్రజలను అజ్ఞానంలో ఉంచాలనేది కమ్యూనిస్టుల విధానంకాదు. ప్రతిచోటా వాక్‌స్వాతంత్ర్యానికి వారు స్వాగతమిస్తారు. అతడు కమ్యూనిజానికి ప్రతికూలుడైనా, అనుకూలుడైనా, మేమెన్నడూ ఆటంకపరచం. మరి కాంగ్రెస్ నాయకులే, కమ్యూనిస్టుల సభకు వెళ్ళకండని తమ అనుచరులను ఆజ్ఞాపించేవారు. వారు మారిపోతారనిభయపడేవారు.

"రజాఖాన్‌గారు కమ్యూనిస్టులకు కొన్ని సలహాలివ్వవచ్చారు. కాని దేశం కోసం త్యాగంచెయ్యడంలోను, బందిఖానాలకు వెళ్ళడంలోను ముస్లింలీగుపార్టీయే నేడు సలహా తీసుకోవలసిన స్థితిలో ఉన్నది. కొందరు "మెక్కా-మాస్కో మైత్రి" అని వెక్కిరిస్తున్నారు. నేను మాత్రం కొన్ని పార్టీలు అందరుతో చేరాలని చెప్పజాలనుకోలేను. అసలు ప్రజాస్వామికానికి ఎవరు ఆటంకం అనేదానినే మనం గమనించాలి.

ధనికులపై ఆర్డినెన్సులు పెట్టాలిగాని ప్రజలపైగాదు

"ఈ ఆర్డినెన్సు ఎంతదారుణమైందో యూరపియన్ పార్టీనాయకుడు దృఢంగా దీనిని బలపరచడంవల్లనే తేలిపోతున్నది. అలాగే వాణిజ్యమండలి అధ్యక్షుడుగూడా ఈ ఆర్డినెన్సును బలపరిచాడు. ఇందువల్ల బయలు పడుతున్నదేమిటి? ఈ ఆర్డినెన్సు చక్కని శాసనమని యూరపియన్‌పార్టీ నాయకుడు చెప్పుచున్నాడు. ఈ ఆర్డినెన్సులను చేయగల నిరంకుశాధికారం గవర్నర్ల చేతిలోఉంచిన ఇండియా 1935 చట్టాన్ని కాంగ్రెసు నాయకులందరూ తీవ్రంగా ఆక్షేపించారని, లోకానికంతా తెలుసు.

ఇలాంటి వర్గాలు బలపరుస్తున్నందువల్లనే ఈ ఆర్డినెన్సు ప్రజా ఉద్యమాభివృద్ధిని అరికట్టేందుకే ఉద్దేశింపబడిందని తేటతెల్లమవుతున్నది. కాంగ్రెసు ప్రభుత్వంలో ఉండగా ఇలాంటి నిరంకుశ శాసనాలు వెలువడుతున్నవంటే, ఈనాటికి బ్రిటిష్ సామ్రాజ్య[illegible] సాగుతున్నవో బోధపడుతుంది. కాంగ్రెసు ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి కమ్యూనిస్టులు ప్రయత్నిస్తున్నారనడం అర్థంలేని ఆరోపణ. ప్రజామంత్రివర్గాలను కూలద్రోయడం కమ్యూనిస్టుల ఉద్దేశమెన్నటికీ కాదు.

మేము కోరుతున్నది ఎలెక్షన్ ప్రణాళికను అమలుపరచమనే

"కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన ఆశయాలను అమలు జరపమని మాత్రమే మేము కోరుతున్నాము. మీరు ప్రజల కిచ్చిన వాగ్దానాలను పూర్తిచేయమని అడుగుతున్నాను. దేశంలో నేడు రైతుల స్థితిగతులు దుర్భరమై పోయ్యాయి. వారికి సాయపడేందుకు మీరు పూనుకొనండి.

ప్రజామంత్రివర్గం చేసినదంతా ప్రజాతంత్ర పద్ధతికాదు

"ఇప్పుడున్నది ప్రజామంత్రివర్గం కాబట్టి, ఈ ఆర్డినెన్సు కూడ ప్రజాతంత్ర పద్ధతికి అనుకూలమైనదేనని కొందరు సభ్యులొక విచిత్ర వాదనను లేవదీశారు. కాంగ్రెసు మంత్రులు భూమిపన్నును ఎక్కువచేసినా, చిన్నఉద్యోగుల జీతాలు మరింత తగ్గించినప్పటికి అవన్నీ ప్రజాహిత శాసనాలే అవుతాయా? ఇలాంటి ఆర్డినెన్సులను ఎవరు అమలు పరిచినా వారు ప్రజాహిత చింతకులు కాలేరు. ఒకవేళ ఈ ఆర్డినెన్సును మార్చి ఆస్థానంలో మరొక గూండాచట్టంలాంటి ప్రజావ్యతిరేక శాసనాన్ని చేసినప్పటికి పరిస్థితేమీ బాగుపడదు. ఇందులో అసలు లోపమేమంటే ప్రజాస్వతంత్ర స్వచ్ఛంద సూత్రాలకిది విరుద్ధమైనది.

ఎవరినిబడితే వారిని అరెస్టు చేస్తున్నారు

"ఈ ఆర్డినెన్సుక్రింద అమాయకులనెందరినో బందిఖానాలో త్రోస్తున్నారు. కమ్యూనిస్టుపార్టీతో సంబంధంలేనివారిని ఒక కాంగ్రెసువానినికూడా అరెస్టుచేశారు. ఇలా చేస్తూపోతే ఒక్కఆంధ్రదేశంలోనే లక్షయాభై వేలమంది ప్రజలను ప్రభుత్వం అరెస్టుచేయవలసి ఉంటుంది. కాంగ్రెసు ఉద్యమాలలో పూర్వం పాల్గొన్న త్యాగధనులెందరినో ఈ రోజు అరెస్టు చేస్తున్నారు.

అర్థంలేని నేరారోపణలు

"ఇప్పుడు అరెస్టయిన వారిపై కొన్ని నేరారోపణలుచేశారు, ఒకాయన మీద ఆరోపణ ఏమంటే, సమ్మెలకు, పికెటింగుకుఆయన బాధ్యుడట మరొక ఖైదీమీద మోపిన నేరమేమంటే కమ్యూనిస్టుపార్టీ కార్యకలాపాలలో అత్యాదరంతో పని చేస్తున్నారనీ, మరొక నేరారోపణ ఏమంటే కార్మికమంత్రిని విమర్శించాడు అనీ.

మంచి వక్తకావడమూ నేరమా?

"స్వచ్ఛంద సేవకదళాన్ని ఏర్పరచారని మరొకరిపై నేరం మోపారు స్వచ్ఛంద సేవకులను ఏర్పరచడం [illegible] దళాలను ఏర్పాటు చెయ్య[illegible]? మరొకాయనమీది నేరం ఆయన మంచి వక్త అట।

"మదరాసు విద్యార్థిసంఘ (ఎం. ఎస్. ఓ.) కార్యదర్శిపై ప్రభుత్వం మోపిన నేరమేమంటే ఆయన జనశక్తి పత్రికాకార్యాలయంలో పనిచేస్తున్నాడని. అదీ ఘోరమైన నేరమేనా? సోవియటు మిత్రమండలిలో చేరాడని మరొకాయనకిచ్చిన ఛార్జిషీటులోచెప్పారు. ఆసంస్థలో కమ్యూనిస్టులేకాదు. ఎందరో హైకోర్టు జడ్జీలుకూడా ఉన్నారు.

నిష్పాక్షిక విచారణ జరపాలి

"ఇలాంటివి నేరాలనిభావించి అరెస్టు చేయవచ్చునా? ఇలాంటి కార్యకలాపాలు నేరమని ఏన్యాయాధిపతి అయినా శిక్ష వేస్తాడా? ఒకనిష్పాక్షిక విచారణ సంఘాన్ని నియమించండి. వారిముందు అన్ని ఆరోపణలూ చేయండి.

"కమ్యూనిస్టుఉద్యమాన్ని విచ్ఛిన్నం చేయడమే ఈఆర్డినెన్సు ఉద్దేశం. అందుకనేపార్టీపై దూషణలూ నిందలూ మోపతము ఆరంభించారు.

"ఈఆర్డినెన్సుతో ఆర్థిక సౌకర్యాలకోసం జరుగుతున్న ప్రజాందోళనను అణచి పారవేయాలని ప్రభుత్వం చూస్తున్నది. పూర్వకాలంలో దమననీతి ప్రజాఉద్యమాలను ఏమాత్రం విచ్ఛిన్నం చేయలేక పోయింది. ఇప్పుడుకూడా అంతే జరుగుతుంది. ఈఆర్డినెన్సును సిద్ధాంతరీత్యా వ్యతిరేకించే [illegible] నా తీర్మానాన్ని బలపర[illegible]తున్నాను."

నైజాం స్టేట్‌కు బ్రిటిష్ సైనిక సహాయం

(మా విలేఖరి)

నైజాంలో మిలిటరీ పరిస్థితులను గురించి విశ్వసనీయమైన మార్గాలద్వారా మరికొన్ని విషయాలు తెలిసినవి.

భారత సర్వసేనాధిపతియగు ఆకిన్‌లెక్ సైన్యం ఇన్‌స్పెక్షన్ చేయు మిషతో హైద్రాబాదుకు వచ్చి పోయిన తర్వాత నైజాం రిజర్వు పోలీసులకు, సైన్యానికి తెలంగాణా ఉద్యమాన్ని అణచుటకు కొంత బ్రిటిష్ మిలిటరీ సహాయం చేయబడింది. బ్రిటిషు సామ్రాజ్య తొత్తులలో ముఖ్యుడైన నైజాంకు బ్రిటిష్‌వారు చేసిన చిహ్నప్రాయమైన సహాయమే అయినప్పటికి, దీనిచే నేటి కష్ట పరిస్థితులయందు అవసరమైనప్పుడెల్లా సహాయం విరివిగా లభించగలదను నమ్మకం నైజామునకు కల్గించుటయందు తోడ్పడ్డది.

నైజాం సైనిక బలహీనత

సంస్థానాలయందలి సైన్యాలు అవసర సమయాలయందు తమ కర్తవ్యాన్ని నిపుణతతో నెరవేర్చజాలవన్న విషయం బ్రిటిష్ వారికి, నైజాంకు బాగా తెలుసు. ముఖ్యంగా హైద్రాబాదు సైన్యం బలహీనత గత యుద్ధంలో బాగా తెలిసిపోయింది. అస్సాం బర్మా యుద్ధంలోకి పంపించబడిన హైద్రాబాదు రెజిమెంటు దీనిని బాగా ప్రదర్శించింది. ఈ రెజిమెంటు బెంగాలుకు చేరగానే తక్షణమే బ్రిటిషు అధికార్లకిందికి దెచ్చి, చాలా కాలం వరకు శిక్షణ యిచ్చారు. ఐనప్పటికి ఈ రెజిమెంటు యుద్ధమునందు కనీస తరగతి నైపుణ్యాన్నిగూడా ప్రదర్శింపలేకపోయింది. యుద్ధం మొదటిరోజులలోనే దీని సంఖ్యలో నూటికి 80 నుండి 90 వరకు తుడిచి పెట్టబడ్డాయి.

తమ సైన్యాన్ని కప్పిపుచ్చుకొనటకు, అప్పటి నైజాం ప్రధానామాత్యుడగు ఛత్తారీ నవాబు ఢిల్లీకిపరుగెత్తి వైస్రాయితో ప్రార్థించి "ఈ రెజిమెంటు వీరోచిత పోరాటం" గురించి రెండు మాటలు మాట్లాడునట్లు చేశారు. చావగా మిగిలిన సైనికులను ఛత్తారీనవాబుగారు ఓదార్చారు.

10,000 బ్రిటిషుసైన్య సహాయం

అందుచే పోలారాలయందు నైజాం మిలిటరీ స్వతంత్రమైనపాత్ర నిర్వహిస్తున్నదనే నమ్మకం నైజాం ప్రభుత్వానికిలేకుండాపోయింది బ్రిటిషుసైనికాధికారులక్రింద 10000 బ్రిటిషు సైనికులను తమకు సహాయంగా ఇమ్మటకు నైజాం ప్రభుత్వం బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు విజ్ఞప్తి చేసినట్లును, బ్రిటిష్‌వారందుకంగీకరించినట్లును, విశ్వసనీయమైనమార్గాలద్వారా నాకుతెలియవచ్చింది వైద్యదళంతో సహా సైన్యమంతా తెల్లవారితో నిండియుండును. అప్పుడే సైనిక పరివారానికు సంబంధించిన ఆఫీసర్లు హైద్రాబాదుకువచ్చి ఏర్పాట్లుచేయుచున్నారు. సామాన్య సైనికులంతా రాలేదు.

నైజాం సైనికాధికారుల శిక్షణ పాఠశాల

[illegible] ఒకపాఠశాల ఆరంభంగానున్నది. ఈ పాఠశాలకు సంబంధించిన వివరాలన్నియూ రహస్యంగా ఉంచబడుచున్నప్పటికీ, ఈపాఠశాల ఒకసంస్థానంలో జరుగుట ఒక మారవిషయం, ఈ శిక్షణ పాఠశాలకు అసాధారణ ప్రాముఖ్యత ఉన్నట్లు భావింప బడుచున్నది.

సైనికుల భర్తీ

నేడు సైన్యంలోకి సైనికులభర్తీ బాగా చురుకుగా జరుగుచున్నది. సైన్యం వృద్ధి పెంచబడుచున్నది.

క్రొత్త సైన్యాధిపతి

ఇంతవరకు నైజాం యువరాజే నైజాం సైన్యాధిపతిగా ఉన్నాడు. కాని ఇప్పుడు ఇతనికి బదులుగా శిక్షణ పొందిన వ్యక్తి సైన్యాధిపతిగా నియమింపబడనున్నాడు.

సామ్రాజ్యవాదుల సైనికకేంద్రం

పై విషయాలన్నియు పరికిస్తే నైజాం సైన్యం పూర్వంవలె నైజాం నవాబుకు భారికపు చిహ్నంగాగాక, యుద్ధానంతర బ్రిటిషు ప్లానుకనుగుణ్యంగా నుండునట్టి మొదటితరగతి సైన్యంగా మార్చబడుచున్నదని స్పష్టమౌచున్నది. హైద్రాబాదు సంస్థానం సామ్రాజ్య వాదుల సైనిక కేంద్రంగా మారుచున్నదన్న మాట

సముద్ర వైమానికకేంద్రం

నైజాంసాగరు ప్రాజెక్టుచెరువు (భారతదేశంలోని పెద్దచెరువులలో నొకటి) ఒక సముద్ర వైమానికకేంద్రంగా చేయుచున్నా రనువార్త లోగడ ప్రకటి పబడింది. ఇది ప్రత్యేకవుద్దేశంతో, సామ్రాజ్యవాదుల ప్లాను [illegible] ధాగంగా నిర్మించబడనున్నది. భారతదేశంలో విప్లవంబరిగి, రవాణాసౌకర్యాలన్నీ తెగిపోతే, ఆయుధాలను, ఇతర సప్లయిలను పెద్దపెద్ద సముద్రవిమానాలద్వారా ఇంగ్లాండు నుండి నేరుగా నిజాంసాగరు యందు దింపుతారట.

నైజాంసాగరుకు రైలుమార్గంలేదు. ఇది సైనికకేంద్రమగుట కామారెడ్డినుండి [illegible] సమీపంగావుంది.

నైజాంప్రభుత్వం దీని కంగీకరించింది. పూర్తిగా [illegible] పరిశీలించి సర్వే చేయుటకు ఆజ్ఞాపించింది.

తెలంగాణా కాంగ్రెస్ స్థాయి సంఘ కార్యదర్శి అరెస్టు

సూర్యాపేట, జనవరి 30

జనవరి 27 వ తేదీన సూర్యాపేట తాలూకా తుంగతుర్తి స్టేషన్ అమీన్ (సబ్‌ఇన్‌స్పెక్టరు) తెలంగాణ కాంగ్రెస్ స్థాయిసంఘ కార్యదర్శి వి. భాస్కరరావుగారిని అరెస్టుజేసి జామీనుపై విడుదలజేశారు. ప్రభుత్వ అనుమతిలేకుండా రెండు గ్రామాలలో బహిరంగసభలలో ఉపన్యసించారని వీరిపై నేరంమోపారు.

ప్రభుత్వ ప్రచురణశాఖ డైరెక్టరుగారి సమర్థన
ప్రజల నెవరినీ సంతృప్తిపరచదు

"ప్రజా ప్రభుత్వం ప్రజలహక్కులనూ అస్తులనూ కాపాడటంకోసం. ఎవరిమీదనైనా చర్య తీసుకోవలసివస్తే అందుకు విచారపడుతుంది. కాని ప్రజలలో ఎవరైనా అక్రమ చర్యలకు దిగటానికి మాత్రం సమ్మతించజాలదు" అంటూ 1 వ తేదీ ప్రజాశక్తి సంపాదకీయానికి మద్రాసుప్రభుత్వ ప్రచురణశాఖ డైరెక్టరుగారు దీర్ఘమైన జాబు వ్రాశారు. దానిని 12 వ తేదీ పత్రికలో పూర్తిగా ప్రచురించాము.

ప్రభుత్వ డైరెక్టరుగారు యింకా ఇలా అన్నారు. "ప్రజాశక్తి ప్రకటించిన వ్యాసం యావత్తూచూస్తే కమ్యూనిస్టుల అక్రమచర్యలన్నిటినీ సక్రమ...

పసలేని వాదన

కాంగ్రెసు కమిటీల తీర్మానాలు

కార్మికులపై ఎంత ప్రేమ?

బెదరింపు మార్గంకాదు

ప్రజాభిమానం కావాలంటే!

పార్టీపై దాడికి బాధ్యులెవరు?
సర్దార్ పటేల్ తికమకలు

పీపుల్సుఏజ్ సంపాదకీయం

భారతదేశమంతటా కమ్యూనిస్టుపార్టీ ఆఫీసులపైన చేసిన దాడిని గురించి తాత్కాలికప్రభుత్వానికి తెలియదనేగాదు. 'పీపుల్స ఏజ్'పై చర్య తీసుకోవలసిందని బొంబాయి ప్రభుత్వానికి సలహాకూడ యిచ్చినట్లు - హోమ్ మెంబరయిన సర్దార్ వల్లభాయ్ పటేల్ కేంద్ర శాసనసభలో అంగీకరించాడు.

ఒక్క కమ్యూనిస్టుపార్టీపైననే గాక అనేక ప్రజాసంఘాలపైన చేసిన దాడిపై యన్. యం. జోషీ తెచ్చిన విరసన తీర్మానానికి జవాబిస్తూ పటేల్ ఈ విషయాన్ని అంగీకరించాడు. దాడులు జరిగిన కొన్ని రోజులకుగాని పటేల్ ఈ విషయాన్ని...

(మిగతా పక్క పేజీలో)

ప్రజలకు దూరమయిన ప్రకాశంగారి నాయకత్వం

పోలీసులకు ప్రకాశంగారి పొగడ్తలు
ప్రకాశంగారికి సామ్రాజ్యవాదుల పొగడ్తలు

మద్రాసు అసెంబ్లీలో కామ్రేడ్ పిల్లంమర్రివెంకటేశ్వర్లు తీర్మానంపై చర్చలో ప్రధాని ప్రకాశం పంతులుగారు కొత్త అర్థిపెప్పును సమర్థించుతూ ఉపన్యసించారు. దానిలో 30 వ తేదీ ప్రకటనలో తాము కమ్యూనిస్టులపైచేసిన ఆరోపణలనే పునరుచ్చరణచేశారు. అంతేగాని, రైతులు సాగుచేసే భూమినుండి ఆరైతులనే తొలగించడానికి జమీందార్లుమిరాశీదార్లు చేస్తున్న దురంతాలను, కార్మికులపైన పెట్టుబడిదారుల దాడిని, జమీందార్లకు, పెట్టుబడిదార్లకు, దొంగవ్యాపారస్తులకు అండగా పోలీసులు ప్రజలపై చేస్తున్న దౌర్జన్యాలను గురించి కామ్రేడ్ పిల్లంమర్రి విరూపించిన విషయాలకు ప్రధాని కించిత్తుకూడ సమాధానం చెప్పలేదు. రైతు కార్మిక నాయకులు, కాంగ్రెసువాదులు అర్థిపెన్స పౌరస్వత్వాలకే నష్టం కలిగించుతుందనీ, రైతు-కార్మిక ప్రజా వుద్యమాలను దెబ్బగొడుతుందనీ, దేశభక్తులందరూ బలవరిచేస్వాతంత్ర్యోద్యమానికే అరిష్టదాయకమనీ చేసిన ప్రకటనలకు దేనికీ సమాధానం చెప్పలేకపోయారు.

పోలీసుల పొగడ్తలు

పైగా పోలీసులను పొగడుతూ ప్రకాశం పంతులుగారు ఇలా చెప్పారు.

"ఈ రాష్ట్రంలో పోలీసు ఉద్యోగులు యిలాంటి విషయాలలో చాల...

"ఇండ్లలోదూరి, ప్రజలను పొడవమని (Stab) బహిరంగంగా తమవారిని రెచ్చగొడుతూ తీవ్రమైన వ్రాతలను ఈ పత్రికలు ప్రకటించాయి."

గ్రూపులున్నాయని విచారం

ప్రజల యిబ్బందులు

పత్రికలపై ఆరోపణలు

ఇది నేరంకాదు

ప్రజాసేవకుల కర్తవ్యము

ప్రజలకు తిట్లు

సామ్రాజ్యవాదుల పొగడ్తలు

గుణపాఠం

కాంగ్రెసువారెవరూ వ్యతిరేకించలేదు కమ్యూనిస్టు వ్యతిరేకతతో పూరుకున్నారు కాని ప్రజలలో వస్తున్న అసంతృప్తిని వినియోగించుకొని ప్రకాశంగారి నాయకత్వాన్ని కూలదోయడానికి ప్రయత్నించుతున్నారు.

కాంగ్రెసు హైకమాండును, గాంధీని వ్యతిరేకించిప్రకాశంగారు ప్రధానిఅయ్యారు ప్రత్యర్థులు ఎంతవణుగుతున్నా ఏమీచేయలేకపోయారు. కాని 10 నెలల పరిపాలనలో ప్రకాశం మంత్రివర్గం ప్రజలకు దూరమయింది. పోలీసు దౌర్జన్యాలను సమర్థించడంవల్ల అపఖ్యాతి పాలయ్యింది.

తాత్కాలిక ప్రభుత్వం ఇలాచేసేదేమి ప్రజలంతాపూనుకోవాలి. ఎందువలననంటే అది సామ్రాజ్యవాదుల ప్లానుకు పోటీ ప్రజలకు విజయమూ చేకూర్చుతుంది.

హజాంగ్ ఆదివాసులపై సైనికుల దారుణచర్యలు

బెంగాల్ అసెంబ్లీలో నిరసన తీర్మానం త్రోసివేయబడింది

[illegible]గార్‌లోని మైమన్సింగ్ జిల్లాలోని [illegible]డలంలో నేడు హజాంగ్‌లనే [illegible]తి ప్రజలపై బ్రిటిష్ అధికారులు [illegible]రీదాడులు సాగిస్తున్నారు. 'టంకా' [illegible]త్తా ధాన్యం రూపంలో ఇవ్వడంఅనే [illegible]తిని టంకా అంటారు) పద్ధతి రద్దు [illegible]వాలనీ, జమీందారీ మక్తా ధన [illegible]వంలో నిర్ణయించాలనీ కోరుతూన్న [illegible]దిద ఆదివాసులు తిరుగుబాటు చేస్తు[illegible]రనే పేరుపెట్టి వారిపై మిలిటరీ నుప[illegible]గిస్తున్నారు. వారు చేస్తూన్న హింసా[illegible]ంత బయటి ప్రపంచానికి తెలియ[illegible]దా దిగ్బంధంచేస్తున్నారు. అక్కడి [illegible]ర్తలు బయటికి పొక్కనీయడంలేదు.

నిలిపివేసిన టెలిగ్రాములు

"'టంక' ఆందోళనను అణచేటం[illegible] సుసాంగ్‌లో యథేచ్ఛగా తుపా[illegible] ఉపయోగిస్తున్నారు. సైన్యాలు ప[illegible]గించబడుతున్నాయి. స్త్రీలు, బిడ్డలు [illegible]దలకొలది మంది హింసించి చంప[illegible]తున్నారు. త్వరలో ఏమానంలో [illegible] ఈవిషయంలో కలగచేసుకోవాలి."

రైతుసంఘం, మైమన్‌సింగ్.
ఫిబ్రవరి 3

"సుసాంగ్ ప్రజలపై మిలిటరీవాళ్ళు యధేచ్ఛగా తుపాకులుపయోగిస్తున్నారు. [illegible]ళ్ళు తగులబెడుతున్నారు స్త్రీలను [illegible]మానిస్తున్నారు. ధాన్యం యెత్తుకు పోతున్నారు. త్వరలో కలుగచేసుకోవాలి."

రైతుసంఘం, మైమన్‌సింగ్.
ఫిబ్రవరి, 4

[illegible]సింగ్ రైతుసంఘం ప్రధాన [illegible] బెంగాల్ ముస్లింలీగ్, బెంగాల్ కాంగ్రెసులకు, కొందరు కాంగ్రెస్ [illegible]సభ్యులకుపంప ఉద్దేశించిన [illegible]ములను టెలిగ్రాఫ్‌ఆఫీసులలో [illegible]నిరాకరించారు.

[illegible]గాంతర' లాంటి పత్రికలు [illegible], వారి కష్టాలయెడ తాము [illegible] చవలసిన బాధ్యతలను కూడా [illegible] ఈ హత్యాకాండను ఒకమూల [illegible]స్తూ, రెండోవేపున దుష్ప్ర[illegible] చేస్తూన్న అధికార వర్గాల మాట [illegible] చిలకలమాదిరిగా వల్లెవేస్తున్నాయి. [illegible] రేకెత్తించే ఉపన్యాసాల' [illegible]కులకు 'ప్రోత్సాహం' కలి[illegible] 'కమ్యూనిస్టులు [illegible] హజాంగ్ ప్రజలు [illegible] [illegible] కాల్పులు కాల్చారు' అంటూ [illegible].

[illegible]కమూల గత శుక్రవారం నాడు [illegible] తేదీ) బెంగాల్ అసెంబ్లీలో [illegible] ప్రజలపై [illegible] దాడులను [illegible] కామ్రేడ్ జ్యోతిబసు [illegible] సభ్యుడు) తెచ్చిన [illegible] తీర్మానానికి [illegible] లేదు.

[illegible] అప్ప [illegible] [illegible] 'హజాంగ్' [illegible] [illegible] జమీందార్లకిచ్చే మక్తా ధాన్య[illegible] [illegible]గాక ధనరూపంలో ఉండాలని [illegible] [illegible] [illegible] [illegible] కొట్టుకున్నట్టు [illegible]

సాధారణమైనదైనా మిలిటరీని పంపించడంలో ప్రత్యేకకారణాలు లేకపోలేదు.

భారతదేశపు తూర్పు సరిహద్దులలో కొండజాతి ప్రజలనందరినీ ఒక ముఠాగా చేసి ఆ ప్రదేశాలను భారతదేశంనుంచి వేరుచెయ్యాలని బ్రిటిష్ సామ్రాజ్యవాదుల ఎత్తులలో ఒకటి విన్న బర్మాలో కెరిన్ కాంగ్రెసువాళ్ళమాదిరిగా ఈ కొండజాతులవారిచేత తాము బ్రిటన్ అధీనంలోనే వుంటామని చెప్పించి అక్కడ తిష్ఠవేయడానికై సాకుకల్పించుకోవడం వాళ్ళ అభిప్రాయం. అఏర్పాట్లు చేసుకొంటున్నారు. ఈ హజాంగ్‌లు నివసించే గోరా పర్వతపంక్తులు ఆ విధంగా ఏర్పడబోయే 'కొత్తనెలవుల' లోకి వస్తాయి. అందుచేత బ్రిటిష్‌సామ్రాజ్యవాదులు తమ కొత్తనెలవులలోకి చైతన్యం పాకడం ఎంతమాత్రం సహించలేకున్నారు. అందుకే బెంగాల్ గవర్నరు బర్రోసు రెండు నెలలక్రితం సుసాంగ్ ప్రాంతాలకు ప్రత్యేకంగావెళ్ళి అక్కడి అధికారులతో సంప్రదించి వచ్చాడు. ఈ గవర్నరు పర్యటనం తర్వాతనే హజాంగ్‌ల ఆందోళన రైతు విప్లవంగా చిత్రించబడి సైన్యాలు పంపబడడం ప్రారంభమయింది.

టంకా ఆందోళన

కాల్మాకండే, దుర్గాపూర్, హలువాఘాట్, నలితాబారీ, శ్రీబర్ధిబాజాలు అయిదింటిలో హజాంగ్, ధలూ మొదలగు కొండజాతుల ప్రజలు లక్షవైపేం మందికి పైగా వున్నారు. వీరంతా రైతులు. వీళ్ళు జమీందారులకు ప్రతిఏటా పంటపండినా పండకపోయినా ఎకరానికి ఇన్ని బస్తాల ధాన్యం అని మక్తాగా ఇచ్చుకోవాలి. దానినే 'టంకా' పద్ధతి అంటారు. రైతుగనక ఆ మక్తా చెల్లించకపోతే భూమినుంచితొలగించివేస్తారు. ఈ మక్తాకూడ తక్కువగా వుండదు ఎకరానికి 7 మొదలు 1[illegible] (ఇంపీరియల్) మణుగుల వరకూ ఉంటుంది. రైతుకు భూమిపై హక్కులేదు. ఆ భూమిలో తన యిష్టం వచ్చినది పండించుకొనే హక్కులేదు.

1937 లో ఈ టంకా పరిస్థితులకు వ్యతిరేకంగా ఆందోళన ప్రారంభమయింది. ఈ రైతు ఆందోళన ఎర్రజెండా నాయకత్వం వహించింది. సుసాంగ్ జమీందారీ కుటుంబాలలోంచి వచ్చిన కామ్రేడ్ మణిసింగ్ ఈ ఉద్యమానికి నాయకత్వం వహించాడు.

ఈ 1937 ఉద్యమం టంకా పద్ధతిని నిర్మూలించలేకపోయినా కొద్దిపాటి ఫలితాన్ని సాధించగలిగింది. 12 ఏళ్ళుగా భూమి దున్నుతున్నవారికి ఆ భూమిపై అధికారం వుండాలని అంగీకరించారు. అంతకుముందు కొన్నాళ్లుగా వ్యవసాయం చేస్తున్నవారు ఒక ఏడాది మక్తాను 'సలామి' (నజరానా) ఇస్తే [illegible] అంగీకరిస్తున్నారు. టంకాకూడా [illegible] మొదలు [illegible] మణుగుల వరకు నిర్ణయించబడింది.

కాని, [illegible] రైతుల స్థితి మెరుగ్గా మార్పులేకపోయింది. అక్కడి భూములు ఏటా ఒక్కపంట పండుతాయి. అప్పటికూడా ఎకరానికి 15, 20 మణుగులకు మించదు. అంతే [illegible]

గ్రాసంకూడా వుండదు. ఈఅర్థాకలికితోడు గోరాకొండలచలి, అడవిప్రాంతాలలో అంటురోగాలు, 1943 కరువు విపరీతంగా జనాన్ని పొట్టబెట్టుకున్నాయి.

ఈ స్థితిలో మక్తాలు చెల్లించుకోలేకపోయారని 1944, 45, 46లలో జమీందార్లు 3200 మందిని భూములనుండి తొలగించేటందుకు కేసులు పెట్టారు.

• సుసాంగ్ జమీందార్లు ఏటేటా లక్షయేభై వేలమంది హజాంగ్‌రైతులనుండి 3 లక్షల మణుగులధాన్యం ఈవిధంగా వసూలు చేస్తున్నారు. ఈదశలో బెంగాల్ తూర్పు జిల్లా లన్నింటా వ్యాపించిన తేభాగాఉద్యమం హజాంగ్ ప్రాంతాలకు కూడాపాకింది. హజాంగ్‌లు ఎర్రజెండా నాయకత్వాన మరల ఉద్యమం ప్రారంభించారు. టంకా రద్దుకావాలి. నజరానాలు పోవాలి. భూములనుండి తొలగించడానికి వీలులేదు. మక్తాలు ధనరూపంలో వుండాలి. ఇవీ వారికోర్కెలు.

హజాంగుల ఈ ఉద్యమాన్ని జోతేదారులు (జమీందారీగుత్తదార్లు) సహించలేకపోయారు. రైతులపై దాడులు ప్రారంభించారు. నలితాబారీ థానాలో సర్వేశ్వర అనే ధులూ జాతి రైతును జమీందారీ గూండాలు హత్యచేశారు కాని, పోలీసులు, అధికారులు ఎంత మాత్రం కదలలేదు. నూర్పిళ్ళు అన్నీ అయిపోయేకాలంలో హజాంగ్‌ల ఈ టంకా వ్యతిరేకోద్యమం తమ ముందు ఎత్తులకు అడ్డం వచ్చేటట్లుగా సామ్రాజ్యవాదులు గుర్తించారు. వారు బర్మా-భారత సరిహద్దులోని కొండప్రాంతాలను కలిపి కేంద్రాధికారంలోంచి విడదీసి తమ గుప్పిట వుంచుకోవాలనే బ్రిటిష్ ప్లానుకు హజాంగ్ వుద్యమం అడ్డుకట్టగా తయారయ్యేటట్లుకనబడింది. ఏ విధ రాజకీయ విజ్ఞానం చొరకుండా కాపాడుకొంటూ వచ్చిన కొండజాతులవారిలో ఎర్రజెండా పలుకుబడి మందుపాతరలో కొరకంచులా కనబడింది. వెంటనే నవంబరు నెలలో గవర్నరు బర్రోస్ సుసాంగ్ వెళ్ళి స్థానికాధికారులతో సంప్రదించాడు. వెంటనే సైన్యాలు కదిలాయి. విమానాలు వెళ్ళాయి. మరతుపాకులు, సన్నీంతో [illegible] దారుణహింసాకాండ ప్రారంభించారు.

భయేర్త్రి దురంతాలు

జనవరి 31 వ తేదీ ఉదయాన సాయుధ పోలీసులు భయేర్తరీ గ్రామం మీద మూడు పర్యాయాలు దాడిచేసి ఎన్నో హింసలు చేశారు నాలుగోమారు [illegible] సైనికులను తీసికొని మరల గ్రామంమీద పడ్డారు. కుముదిని అనే 17 ఏళ్ళ యువతిని పట్టుకొని, చెరచి [illegible] ఈడ్వసాగారు. ఆమెను [illegible]కోవడానికై గ్రామంలోని స్త్రీ పురుష రైతులు పరుగెత్తుకొనివచ్చారు. పోలీసులు కుముదినిని [illegible] పెట్టి ఆమె భుజంమీద రైఫిలు ఆనించి ప్రజలపై కాల్చడం ప్రారంభించారు. ఈ కాల్పులవలన కొందరు ప్రజలు మరణించారు. కాని ప్రజలు వెనుకతగ్గకుండా పోలీసులపై బడ్డారు. ఇద్దరు పోలీసులు చచ్చిపోయారు. మిగిలిన వారంతా పారిపోయారు.

[illegible] 1 వ తేదీన [illegible]

సైనికులు, మైమన్సింగ్ నుంచి సాయుధ పోలీసులు సుసాంగ్‌కు పంపబడ్డారు. బ్రెను తుపాకులు, మర తుపాకులు యథేచ్ఛగా ఉపయోగించ బడినాయి. భయేర్తరీ గ్రామం తగులబెట్టివేయబడింది. ఒక్క ఆగ్రామంలో 28 గురు స్త్రీ పురుషులు తుపాకిగుళ్ళవలన చనిపోయారనీ, చాలమంది గాయపడ్డారనీ 'యుగాంతర' పత్రిక విలేఖరియే వ్రాశాడు. రైతుల యిండ్లలోని ధాన్యం అంతా ఎత్తుకు పోయారు.

3 వ తేదీన రైతు వుద్యమానికి కేంద్రం అయిన 'వెంగోరా'పై దాడి చేశారు. దానికిముందు విమానాలు గస్తీ తిరిగాయి. 3 మరతుపాకులు, 2 టామీ తుపాకులు ఒక బ్రెన్ తుపాకీ, కొన్నిడజన్ల రైఫిళ్ళతో సైనికులు ఈ గ్రామం మీద దాడి చేశారు. జిల్లా మేజిస్ట్రేట్ బాస్టిన్ స్వయముగా ఈ దళాలకు నాయకత్వం వహించాడు. కమ్యూనిస్టుపార్టీ ఆఫీసులపై పెట్రోలుపోసి తగులబెట్టారు. రెడ్‌క్రాస్‌వారు గ్రామస్థులలో పంచడానికి సప్లయి చేసిన ధాన్యం, పాలడబ్బాలు మొదలయినవన్నీ తోలుకుపోయారు.

అక్కడనుంచి వారు జగర్తలాపై దాడిచేశారు. గ్రామం ధ్వంసంచేసి, కనపడిన వారినెల్లా హింసించి, చేతికందినదెల్లా ఎత్తుకుపోయారు. నేడు ఈప్రాంతాల ప్రజలందరూ అడవులపట్టి పోయారు.

జిల్లా మాజిస్ట్రేటు స్వయంగా సైనికులను వెంటబెట్టుకొని ఒక్కొక్క గ్రామమే వెళ్ళి దారుణ హత్యాకాండ సాగిస్తున్నాడు.

ఈ హత్యాకాండను నిరసిస్తూ కాంగ్రెసు, లీగు ఎమ్. ఎల్. ఎ. లు ప్రకటనలు చేశారు.

మనోరంజనధర్ ప్రకటన

మైమన్సింగ్‌నుంచి కాంగ్రెసు ఎం. ఎల్. ఎ. మనోరంజన్‌ధర్ హత్యాకాండను ఈ విధంగా ఖండించారు. "సామ్రాజ్యవాదోద్యోగులు తమ నిర్బంధచర్యలను నేడు సుసాంగ్ ప్రజలపైకి త్రిప్పారు. గత కొద్దిరోజులుగా సుసాంగ్ ప్రాంతంనుండి పోలీసుల దుండగచర్యలు ఒళ్లు జలదరింపచేసేటట్లు వినవస్తున్నాయి. ఆ ప్రదేశాలలో తిరిగి చూసివచ్చిన కాంగ్రెసు సేవకుల నోట ఆ ఘోరాల వృత్తాంతం విన్నాను. ఇంతవరకు అధికారులముందు మేము తెలిపిన అసమ్మతులవలన ప్రయోజనం లేకపోయింది. బెంగాల్ ఎసెంబ్లీలో ఈసమస్య కదపడానికికూడా అవకాశం ఇవ్వడం లేదు"

మౌల్వి అక్బర్ అలీ (మైమన్సింగ్ లీగ్ ఎం. ఎల్. ఏ.)

"హజాంగ్‌గ్రామాలు యుద్ధరంగంగా చేయబడినాయి. పోలీసు, మిలిటరీ తుపాకులకు అమాయకప్రజలు గురిఅయిపోతున్నారు. అక్కడి బీదప్రజానీకం బ్రిటిష్ వాళ్ళతో యుద్ధానికి ఏర్పాట్లు చేశారంటే ఎవరూనమ్మలేరు. ఆప్రదేశం బ్రిటిష్ గవర్నరు పాలనలోవుంది. గవర్నరుకాని, మంత్రిగాని ఆప్రదేశానికి వెళ్ళి దురంతచర్యలు నిలపాలి."

మైమన్సింగ్ సోషలిస్టు రివల్యూషనరీపార్టీ శాఖకార్యదర్శి నరేశసోమే ఈ [illegible]

"టంకా వ్యతిరేకోద్యమాన్ని అన్ని పార్టీలూ బలపరచాలి. సైన్యాలను రప్పించివేసి, రైతుల కోర్కెలను ప్రభుత్వం అంగీకరించేటట్టు వొత్తిడి చేయాలి."

శ్రీ పాన్సరేగారి స్మారకచిహ్నం

నాందేడు జిల్లాలో పోలీసు అధికార్ల కుట్రచే గూండాలచే హత్యగావింపబడిన స్టేటుకాంగ్రెస్ నాయకుడగు శ్రీ పాన్సరేగారికి 50 వేల ఖర్చుతో ధర్మాబాద్‌నందు ఒక స్మారకచిహ్నంగా, ఒక భవనం నిర్మించు ఏర్పాట్లు జరుగుచున్నవి. ఈ భవనమునందు 25 వేల ఖర్చుతో ఒక గ్రంధాలయం స్థాపించబడుతుంది. భవనములోని మిగతా భాగం కార్యకర్తలకు బసగా ఉపయోగపడుతుంది. రాజకీయ కార్యకర్తలకు ట్రైనింగు యిచ్చుటకు కేంద్రంగాను, గ్రామ ప్రజలకు సేవా కేంద్రంగాను స్మారకచిహ్నం ఉపయోగపడుతుంది. శ్రీ రత్నాలీకరు కుటుంబమువారు ఈ కార్యం కొరకై రెండున్నర ఎకరాల భూమి దానపూర్వకంగా ఇచ్చారు నాందేడుజిల్లాలో 30 వేలు వసూలుజేయుటకు నిశ్చయింపబడింది.

స్టేట్ కాంగ్రెసుపై నిర్బంధవిధానం

హదుగావుతాలూకా (నాందేడ్‌జిల్లా) కుపీ గ్రామ కాంగ్రెసు సభ్యుడగు మల్లారెడ్డిగారిని హిమాయతు నగరము సబ్ ఇన్‌స్పెక్టరు పోలీసుస్టేషన్‌కు పిలిపించి "ముందు కాంగ్రెసు పేరువలిస్తే నీపని పట్టుతాను" అని బెదిరించాడు.

కాంగ్రెసు కార్యదర్శికి దెబ్బలు

దానితర్వాత స్థానికకాంగ్రెసు కార్యదర్శి యగు శ్రీ గణపత్‌రావుగారిని లెవీ చెల్లించుటయందు ఆటంకాలు కల్పిస్తున్నారనే నెపంపైన పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు బూతులు తిట్టి విపరీతంగా కొట్టాడు. ఈ విధంగా జులుం జేస్తూ "నాఫిర్కాలో కాంగ్రెసు ఊరు పేరు లేకుండా చేస్తానని" ప్రగల్భాలు కొట్టాడు.

కాంగ్రెసులోచేరి వెట్టిచేయ నిరాకరించినందుకు చెప్పుదెబ్బలు

అర్మూరు తాలూకా (నిజామాబాదు జిల్లా) లోని ఇబ్రాహింపటన్ గ్రామము నందలి పోలీసు మొహరిరు (రైటరు) నర్సన్నఅను హరిజనుని జనవరి 28 తేదీన పిలిపించి తనకాలి చెప్పుతో, అతనిని చాపుదెబ్బలు కొట్టి, అతడు కాంగ్రెసులో చేరినాడని అతనికి గర్వం వచ్చినదనియు అందుకు తాను ఏమి చేయనున్నాడో చూడమని ఏమేమో బెదిరించి బూతులు తిట్టాడు. ఇద్దరు పోలీసు కానిస్టేబుళ్ళను హరిజనవాడకు పంపింది, హరిజనుల ఇండ్లలోని జంతువుల తోళ్ళను ఇతర వస్తువులను జప్తు చేస్తానని బెదిరించాడు.

ఈగ్రామంలో హరిజనులు కాంగ్రెసు ప్రచార ఫలితంగా వెట్టిచేయ నిరాకరించుటయే వారుచేసిన మహాపరాధము [illegible]

కొత్తభూమిశిస్తు బిల్లువల్ల జమీందారీల రద్దు వెనక్కుపోతూంది

బిల్లులో ఈనాము రైతుల ప్రసక్తేలేదు

ఆంధ్రరాష్ట్ర రైతు సంఘం సూచించే ముఖ్య సవరణలు

వ్యవసాయదారునికి, ప్రభుత్వానికి మధ్యవున్న దళారీలనందరినీ వెంటనే తొలగించడమే తన ప్రధానాశయమని కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికలో ప్రకటించింది. తమ బాధలకన్నిటికీ మూలమైన జమీందారీ, ఇనాందారీ విధానాలు రద్దవుతాయని రైతులు ఆశించారు. తమ ఓట్లతో కాంగ్రెసును గెలిపించారు. కాని మద్రాసు కాంగ్రెసు మంత్రివర్గం అనుసరిస్తున్న వైఖరి పరికిస్తే వ్యవసాయానికి గుదిబండగా తయారయి, రైతులను పీల్చుకుతింటున్న జమీందారీ, ఇనాందారీ విధానాలను ఇంతలో రద్దు చేయడానికి మంత్రివర్గం సంకల్పించనట్లు తోచకమానదు.

తాము అధికారంలోకి వచ్చిన 10 మాసాలకు జమీందారీ విధానం రద్దు చేయాలంటూ మద్రాసు మంత్రివర్గం కౌన్సిల్‌లో ఒక తీర్మానం ప్యాసు చేయించింది. ఆ తీర్మానం చర్చ జరిగేటప్పుడు మరి మూడుమాసాలలోగానే జమీందారీల రద్దు బిల్లు ప్రవేశపెడతామని ప్రధాని చెప్పిన మాటకూడ నిజమే. కాని యింతలోనే జమీందారీలలోని శిస్తులు 1802 నాటి రేట్లుగా మాత్రమే ఉండాలని ఒకకొత్త ఎస్టేటు ల్యాండ్ రివిన్యూ బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టబడింది.

జమీందారీల రద్దు బిల్లు తేవాలి

ఈ బిల్లు ప్రకారం ఎంతమంది ఉద్యోగ బృందాన్ని నియమించినా 1802 నాటి రేట్లను ప్రతి ఎస్టేటులో ప్రతిసర్వేనెంబరు తేల్చేటప్పటికి అధమం 10 సంవత్సరాలైనా పట్టదా? ఇక జమీన్ రైతులకు తాము కల్గించబోయే సౌకర్యాలు ఎప్పటి కందుతాయి? తాత జబ్బు అవ్వముండ మోసిన తర్వాత కుదురుతుందన్నట్లుంది.

రైతాంగం మంత్రివర్గంయొక్క మందకొడితనాన్ని ఎక్కడ గుర్తించి పోతుందోనని, వారి కళ్ళనీళ్ళు తుడవడానికి జమీందారీ రద్దు తీర్మానాన్ని ప్యాసు చేయిస్తున్నారు. తీర్మానాల కాలం ఏనాడో గతించింది. జరుగవలసింది కార్యాచరణయేనని మంత్రివర్గం గ్రహించివుంటే జమీన్‌రైతులు, వారితో పాటు ఇతర ప్రజానీకమంతా ఎంతో సంతోషించివుండేవి. అసలు జమీందారీ విధానాన్ని రద్దుజేయకుండా దీనిని ఎంత సంస్కరించినా కలిగే ప్రయోజనము శూన్యం. అందుచేత ఈ అసెంబ్లీ సమావేశంలోనే, జమీందారీ, ఈనాందారీలు ఎట్టి నష్టపరిహారం లేకుండా రద్దుజేయడానికి సమగ్రమైన బిల్లు తీసుకురావలసిందిగా మంత్రివర్గాన్ని కోరుతున్నాం.

ఒకవేళ మంత్రివర్గం ప్రస్తుతపంధానే అనుసరించగోరి ఎస్టేటు ల్యాండు రివెన్యూ బిల్లునే ప్యాసుచేయ తలపెట్టితే దానిలోగల ముఖ్యలోపాలనైనా సవరించాలి. లేకపోతే ఈబిల్లువల్ల రైతులకుగాని, రాష్ట్రప్రజానీకానికిగాని కలిగే ప్రయోజనం వుండబోదని తెలియజేస్తున్నాము. అందుచేత మంత్రివర్గం మేము సూచించే ముఖ్యసవరణలతో బిల్లును ప్యాసుచేయాలని కోరుతున్నాము.

బిల్లు ఉపోద్ఘాతంలో రైతులకున్న హక్కులను స్పష్టంగాను, సూటిగాను ప్రకటించలేదు. 1802 శాశ్వతపైసలా నిర్ణయం ప్రకారం, కరణం రెగ్యులేషన్ ఉత్తరువులవల్ల రైతులకు శాశ్వతసిస్తు నిర్ణయమున్నూ, శాశ్వత జిరాయితీ హక్కున్నూ (Fixty of tenure) కలుగజేయబడినా, దానిని జమీందార్లు కేవలం మేల్వారందార్లు (శిస్తువసూలుదార్లు) మాత్రమేనని ఘంటాపదంగా చాటియుండగా ప్రస్తుతబిల్లులో అస్పష్టమైన, అనుమానస్పదమైన పదజాలాన్ని ఎందుకుఉపయోగించారో దురూహ్యంగా వుంది. ఈ ఉపోద్ఘాతాన్ని తిరిగిమార్పుజేసి, రైతులకున్న సర్వ హక్కులు స్పష్టంగా, అనుమానాలకు తావులేకుండునట్లు ప్రకటించాలి.

ఈనాముల మినహాయింపు అక్రమం

ఈనాములను ఈబిల్లుక్రిందికి తీసుకురాకపోవడం మిక్కిలి శోచనీయం. పైగా రివిన్యూ మంత్రి కరంతుగారు జమీందారీ రద్దుతీర్మానంమీద లెజిస్లేటివ్ కౌన్సిలులో మాట్లాడుతూ ప్రకాశంకమిటీ సిఫార్సుల ననుసరించి ఈనాములకు వేరేబిల్లు తెస్తామన్నారు. ప్రభుత్వానికి వ్యవసాయదారునికి మధ్యనున్న దళారులనందరినీ తొలగిస్తామని చెప్పుతూ జమీందారీలనుండి ఈనాంలను ఎందుకు వేరుపరచాలి? ఈనాందార్లు జమీందార్లకంటే ఏమైనా భిన్నమైనవారా? ఈనాము రైతుల కష్టాలు జమీందారీ రైతులకంటే ఏమాత్రమైనా తక్కువగానున్నాయనా? ఈనాంరైతులే ఇంకా ఎక్కువగా బాధపడుతున్నారని మంత్రిగారే చెప్పారుగదా? అటువంటప్పుడు జమీన్‌రైతులకు తాము కల్గించబోయే ఈ స్వల్ప సదుపాయాలైనా వారికెందుకు కల్గించరు? అసలు జమీందార్లు ఈనాందార్లు ఏకగోత్రీకులేగదా? ప్రకాశంకమిటీలోని అధికసంఖ్యాకులు ఈనాందార్లపైగల ప్రత్యేకాభిమానం, పక్షపాతదృష్టితో ఈనాములను జమీనులనుండి వేరుచేయుటానికి అసంబద్ధమైన అసంగతమైన ఏవేవో డొంకతిరుగుడు వాదనలను తెచ్చిపెట్టి ఈనాములు జమీలు వేరుగా చూడబడాలన్నారు. ఆచారసిద్ధంగా భారతదేశంలో భూమిహక్కు రైతుదేనని మన్రోలాంటి విదేశీయులుకూడ అంగీకరించారు. ప్రకాశంకమిటీ కూడ జమీందారీలలో భూమిపై హక్కు రైతుదే నన్నది. తనకేలేని భూమిహక్కు ప్రభుత్వం జమీందార్లకెట్లా యివ్వగల్గుతుంద నేసరియైన ప్రశ్న లేవదీశారు. ఇక ఈనాంల విషయంవేరు అనటం ఎంత బేసబబుగా వుంటుందో చూడండి. ఈనాములన్నీ ఎలా పుట్టాయి? పండితులకో, భట్రాజులకో, రాజసేవకులకో లేక దండనాయకులకో వారివారిసేవకులకు ప్రతిఫలంగా హిందూ రాజులుగాని, మహమ్మదీయ రాజులుగాని, లేక కంపెనీవారుగాని లేక వీరిక్రింద ఉద్యోగస్తులుగాని యిచ్చినవేగదా? రాజుకేలేని భూమిహక్కు అతనివద్ద దానం పట్టిన ఈనాందారునికెక్కడనుండి పూడివడుతుంది?

ఈనాందారు ఆనాటికి సాగుచేస్తున్న భూమినేవారు దానంచేసి వుండవచ్చు. అందుచేత ఈనాందారుకు కుడివరం, మేల్వారం హక్కులు రెండూ సిద్ధించవచ్చుగదాయనే కుతర్కం ఒకటివుంది. ఒక గ్రామాన్ని యావత్తూ, లేక గ్రామ ఆయుకట్టులో పెద్ద ఖండ్రికను ఈనాంగా యిచ్చినప్పుడు, అట్టి గ్రామంలోని భూమివంతా, లేక గ్రామంలోని భాగాన్ని ఈనాందారుడు స్వయంగా సాగుచేసున్నారనటం ఎంత అర్థరహితమైనవాదన అలా చేయడం సాధ్యమవుతుందా? అందుచేత మేజరు ఈనాముల విషయములో ఈనాందారుకు భూమిహక్కుతో ప్రసక్తేలేదు. అతనికివ్వబడినది శిస్తు వసూలుమాత్రమే. ఈనాటికి అమల్లోన్న చట్టాల ప్రకారంకూడ ఈనాం రైతులు జమీన్ రైతులు ఒకటిగానే చూడబడుతున్నారు. ఈనాం రైతుల జిరాయితీ హక్కులు స్పష్టంగా అంగీకరించబడ్డాయి. మంత్రివర్గం ఈనాంలను జమీలనుండి వేరుచేసి ఆంధ్రదేశంలో నున్న 2300 గ్రామాలలోని ఈనాము రైతులకు ద్రోహం చేయరాదని హెచ్చరిస్తున్నాము. ఈ బిల్లులో సెక్షను 3, క్లాజు 6, లో ఎస్టేట్లక్రింద ఈనాంలను కూడాచేర్చి ఆ రైతులకుకూడా ఈ కొద్దిపాటి సదుపాయాలను కలుగచేయాలని కోరుతున్నాం.

జమీందారుల స్వంత ఆస్తి

ఇక జమీందార్ల స్వంత ఆస్తికివ్వబడిన నిర్వచనం బహువిశాలంగాఉంది. స్వంత కమతం, శేరీ, ఖాస్, పన్నానీ మొదలగు పేర్లతో పిలువబడే భూములే గాక, 1908 జూలైకి పూర్వం వరసగా 12 సంవత్సరాలు జమీందారు సాగుజేస్తున్న భూములుకూడా జమీందారు స్వంతఆస్తి అట. ఈ నిర్వచనం ప్రకాశం కమిటీ మూలసూత్రాలకే విరుద్ధము. 1802 పర్మినెంటు సెటిల్మెంటు ప్రకారం జమీందార్లు కేవలం శిస్తు వసూలుచేసే ప్రభుత్వ ఏజంట్లు మాత్రమేనసీ, వారికి సాముదాయక భూములపైగాని, బంజరు భూములపైగాని, రైతు భూమిపైగాని ఎట్టి హక్కులు లేవని నిర్ధారణ చేయబడింది. ఆనాడులేని విశాలమైన హక్కులు ఈనాడు ఎక్కడనుండి వచ్చాయి. 1908 ఎస్టేటు సందర్భంలో ఈ విషయంపై పోర్జ్సు ఇచ్చిన ఉపన్యాసము గమనించదగ్గది. "బంజరు భూములను సాగుకిచ్చే హక్కు జమీందారుకున్నూ, రైతులకు ఆభూములలో ఆచారసిద్ధమైన హక్కులున్నాయి. కాబట్టి బంజర్లను జమీందారు స్వంత కమతంగా మార్చుకోడానికివీలులేదు. ఈనాడురైతీభూమిగా నున్నది. జమీందారు స్వంత కమతం క్రిందికి రావడానికి వీలులేదు. అసలు జమీందార్ల స్వంతకమతాలు విస్తరింపజేయుడానికిగాని వీలిస్తే, ఎస్టేట్లన్నీ స్వంత కమతాలయిపోతా యన్నారు. ఒకనాడు రైతీభూమిగా వున్నది ఏకారణంచేత కూడాదాని స్వభావాన్ని కోల్పోదుగదా?

జమీందార్లు నేడు స్వంతకమతాల పేరిట చూపెడుతున్న విశాలభూఖండాలు ఎక్కడనుండి వచ్చాయి. ఓపికతో ఈ భూముల చరిత్రలోకి వెళ్ళితే సత్యం బయటపడుతుంది. ఉదాహరణకు ఒకటి రెండు ఎస్టేట్లను తీసుకుందాం. చల్లపల్లి జమీందారు 17 వేలకుపైగా భూములను తన స్వంత కమతాలంటున్నాడు. ఈ భూమంతా ఈయన కెక్కడనుండి వచ్చింది? 1864 ప్రాంతంలో వచ్చిన ఉప్పెనగాలికి నష్టపడ్డ కుటుంబాల ఆస్తినంతా కాజేశారు. రైతులు విడుపలపెట్టిన భూములుకూడా, స్వంత కమతాలలోచేరాయి. లంకభూములలో రైతు పట్టాభూమికూడ ఒకసారి నదీపాతమై తిరిగి ఏర్పడితే కరణాల లోబరచుకొని స్వంత కమతం భూములుగా దొంగ రికార్డులు సృష్టించారు. రైతులుతరతరాలుగా సాగుచేస్తున్న భూములనుకూడ తానే సాగుచేస్తున్నట్లు దొంగలెక్కలు వ్రాయించిసాగుచేస్తున్న రైతులు పాలేళ్ళు వుంటున్నట్లు, పాలేరుతనం కవుళ్ళు వ్రాయించుకుంటాడు. ఈ విధంగా ఈనాడు 17 వేల ఎకరాలకు పైగా స్వంతకమతం అంటున్నాడు. ప్రతిచోట ప్రతి స్వంతకమతం విషయంకూడ ఇంతే. ఈ భూమినంతా స్వంతకమతం భూములుగా అంగీకరించడం ఒక ప్రక్కను జమీందార్లకు లేదనిచెప్పే హక్కును క్రియలో అంగీకరించడమే జరుగుతుంది.

1802 నాటికున్నదే స్వంతఆస్తిగా ఎంచాలి

అందువల్ల 1802 పర్మినెంటు నాటికి జమీందారు స్వయంగా సాగుజేసుకుంటున్న భూములనే వారి స్వంత కమతాలుగా గుర్తించాలి. స్వంతకమతాలనబడే భూములలో ఈరోజు సాగుజేస్తున్నవారికి సర్వహక్కులూ కలుగజేయాలి. మిగతాభూమిని బంజరు భూమిగా పరిగణించి వ్యవసాయ కూలీలకు సాగుకివ్వాలి. ఇది చేయవంతకాలం ఈబిల్లు ఉపోద్ఘాతంలో చెప్పబడినట్లు ఇంతకాలమూ, జమీందార్లు అన్యాయంగా చలాయించిన హక్కులను రైతులకు పునఃసంక్రమింప జేసేదేముంటుంది? అందుచేత సెక్షన్ 3 లోని 17 వ క్లాజును పై విధంగా సవరించాలి.

8, 9 సెక్షన్లలో అన్ని ఎస్టేట్లలోనూ 1802 శిస్తులు నిర్ణయించబడాలన్నారు. ఈ సందర్భంలో మంత్రివర్గమొక విషయాన్ని గుర్తించాలని కోరుతున్నాం.

కొన్నిచోట్ల 1802 నాటి రేట్లను నిర్ణయించడమే అసాధ్యం కావచ్చు. దిండిగల్లు ప్రాంతాల్లో నాటిశిస్తులు, నేటి శిస్తులకంటె చాల హెచ్చుగా ఉన్నాయని శ్రీ వైద్యనాథయ్యరుగారు స్పష్టపరిచారు. ఇందువల్ల 1802 నాటిశిస్తులవల్ల అచ్చటి రైతులపై మరింత శిస్తుభారం పడుతుంది.

ఆంధ్రదేశంలోకూడ కొన్ని జమీలలో 1802 నాటిశిస్తు ధాన్యరూపంలో పాలుపద్ధతిని నిర్ణయించబడింది. ఈ పాలు ధాన్యానికి 1802 నాటి ధరల ననుసరించే శిస్తు నిర్ణయించినా పాలు ధాన్యం మొత్తం నిర్ణయించేదెలా? అప్పుడు పండినపంట తేల్చడం సాధ్యమవుతుందా? ఇప్పటి పంటమీద ఆధారపడటానికి ప్రస్తుతం రైతులు చాలచోట్ల ఎక్కువ ఖర్చుపెట్టి 1802 నాటికంటె ఎక్కువ పండిస్తున్నారు. ఈ పరిస్థితులలో 1802 నాటి శిస్తులన్నంత మాత్రాన రైతుకు లాభంలేకపోగా దుంగదింపి దూలం ఎత్తినట్టుకాదా?

అందుచేత ఎక్కడైనా 1802 నాటి శిస్తు ఇప్పటి అతరాపు రైత్వారీ భూముల శిస్తుకన్న మించి ఉన్నప్పుడు రైత్వారీ రేట్లకన్న మించి విధింపరాదని చట్టంలో సహజంగా [illegible]

బంజర్లు సాగుకిచ్చే హక్కు జమీందారు కియ్యరాదు

సెక్షన్ 12 లో ఎట్టి నజరానా తీసుకోకుండా ప్రభుత్వం నిర్ణయించే నిబంధన ననుసరించి బంజరు భూములను సాగుకిచ్చే హక్కు జమీందారుకు వదలబడింది. సాగుకిచ్చేహక్కు జమీందారు కున్నంతకాలం రైతులలో రైతులకు పోటీలుపెట్టి దాటుమాటుగా నజరానాలు కాజేస్తుంటాడు. పైగా ఈనాడు బంజరుగా పడియున్న లక్షలాది ఎకరాలు ఇతను వెంటనే సాగులోకి తెస్తాడనే నమ్మకమేముంది? తమ ఆశ్రితులకే కట్టబెట్టవచ్చు. అందుచేత బంజరు భూమిని సాగుకిచ్చే హక్కు గ్రామ పంచాయితీల కివ్వాలి ఏ ఒక్కవ్యక్తికీ 5 ఎకరాల పల్లం, 10 ఎకరాల మెట్టకు మించకుండా వుండునట్లు బీదరైతులకు, వ్యవసాయకూలీలకు ఈబంజర్లను సాగుకిచ్చునట్లు ప్రభుత్వం నిబంధన చేయాలి.

సెక్షన్ 13,- 1937 సెప్టెంబరు 25 అనంతరం జమీందారు సాగుకిచ్చిన బంజరుభూములలో ఏవి ప్రజాక్షేమానికి విరుద్ధమైనవి కావో, ఏవి రద్దుకావలసి వుంటవో నిర్ణయించే అధికారం స్పెషల్ ఆఫీసరుకుగాని, జిల్లా ట్రిబ్యూనల్‌కు లోబడిగ్రామపంచాయితీలే నిర్ణయించాలి. అప్పుడుగాని జమీందారు యిచ్చిన బినామీ పట్టాలన్నీ రద్దుగావటానికవకాశముండదు.

అన్యాక్రాంతాలు

సెక్షన్ 15, లో సాముదాయక భూములలో జమీందార్లు చేసిన దురాక్రమణలు, అన్యాక్రాంతాలు మొ॥ వాటిని 1908 నుండి రద్దుచేయడం సరిపోదు. పర్మినెంటు, సెటిల్మెంటు నాటినుండి వారుచేసిన అన్యాక్రాంతాలను రద్దుగావించాలి. యీ అన్యాక్రాంతాలనుకూడ జిల్లా ఎస్టేటు ట్రిబ్యూనల్‌కు లోబడి గ్రామ పంచాయితీలే నిర్ణయిస్తాయి.

అడవులపై ఫీజులు

సెక్షన్ 20 లో అడవులలో 1802 నాటికే జమీందారుకేమైనా పన్ను చెల్లుతూంటే ఆఫీజు చెల్లిస్తూ రైతులు అనాదిసిద్ధంగావస్తూన్న నర్వహక్కులు అనుభవించవచ్చునని వుంది. ప్రకాశం కమిటీ రిపోర్టులో జమీందార్లకు అడవులలో ఎట్టిహక్కులు లేవని రైతులు ఏవిధమైన అడ్డు ఆటంకము లేకుండా వారికి అనాది సిద్ధంగా వస్తున్న సర్వహక్కులు అనుభవించవచ్చునన్నారు. జమీందార్లు అడవులకు, మామూలుగా గ్రామాలలో వున్న సాముదాయిక భూములకు భేదమున్నదని పెట్టిన వాదనను పూర్తిగా త్రోసివేశారు.

మరి యీ బిల్లు నూతనంగా జమీందార్లకు ఫీజు చెల్లించాలనటం ఏమీ సబబుకాదు. అందుచేత యీ సెక్షన్‌లో కూడా ఆ షరతులను తొలగించాలి. అటవీ పంచాయితీలు ప్రభుత్వం నియమించటం కాకుండా, ఆ గ్రామాలలోని వయోజనులందరిచే ఎన్నుకోబడాలి. ఏ కారణంచేతనైనా అట్టి కమిటీని రద్దు చేస్తే వెంటనే మరొక కమిటీకి ఎన్నిక జరపాలి.

సెక్షన్ 21, రిజర్వు అడవులలో కూడ పశువులను మేపుకొనే హక్కుండాలి.

జలాధార మరమ్మతు ప్రభుత్వమే చేయాలి

సెక్షన్ 24, 97, 98 మొదలగు వాటిలో జలాధారాల మరమ్మతు జమీం[illegible]

సంస్థానాధీశులతో అఖిలభారత కాంగ్రెస్ నాయకుల రాజీధోరణి

మితవాద స్టేట్ కాంగ్రెస్ నాయకుల నిజస్వరూపం బైటపడుతోంది

(మా రాజకీయ విలేఖరి)

స్టేటు కాంగ్రెసులో మితవాదులకు ... వాదులకు కలిగిన అభిప్రాయబేధాల ...

నామాలను ఉపసంహరించు కోవాలని కోరారు.

జిల్లా ప్రజలసహాయార్థమై 2090 రూపాయలు ప్రోగుజేశారు. వీరు స్వయంగా నల్గొండజిల్లా పర్యటన మరొకసారి ...

మితవాద స్టేటుకాంగ్రెసు నాయకుల నిజస్వరూపం బైటపడుతున్నది

రామాచారిపైన దీక్షితులు మరియు...

మందుముల నర్సింగరావు స్టేటుకాంగ్రెసునుండి రాజీనామా

నెహ్రూ సలహా

వైద్యాగారి వైఖరి ఖండన

వల్లగొండజిల్లా ప్రజలకు సహాయం

కథ

(3 వ పేజీ తరువాయి)

ఉద్యోగుల జీతాలు

(4 వ పేజీ తరువాయి)

ప్రజలకొక మనవి

మహారాష్ట్ర ప్రాంతంతో నిర్బంధ లెవీ వసూళ్ళు

స్వామీ రామానందతీర్థగారి ఖండన

అఖిలభారత కాంగ్రెసు నాయకత్వం హైదరాబాదు సంస్థానంలో ప్రజా పోరాటాలను అపుటకు ఎంత ప్రయత్నించుచున్నప్పటికీ, స్టేటుకాంగ్రెసు నాయకులు ...

లకు అక్టింగు తాలూక్‌దార్ 60 మంది పోలీసులు ముగ్గురు సబ్ ఇన్‌స్పెక్టర్లు, ఒక సర్కిల్ ఇన్‌స్పెక్టరు, సూపరెండెంటుతోసహా గ్రామంలో ప్రవేశించారు. ...

శ్రీ స్వామీ రామానందతీర్థగారి ఖండన

ఇండ్లపై దాడి—దోపిడి

మెడబట్టి నెట్టించారు

నెహ్రూ సమాధానం ఏమిటి?

కమ్యూనిస్టులపై దాడుల గురించి బ్రిటన్‌లోని భారతీయులలో ఆందోళన

క్మ్యూనిస్టుపార్టీ, కార్మిక రైతుసంఘం ఆఫీసులపై జనవరి 24 వ తేదీని జరిగిన పోలీసు దాడులు అరెస్టులపట్ల, పండిత నెహ్రూగారి 'నేషనల్ హెరాల్డు' పత్రిక లండన్ విలేఖరి ఒక రిపోర్టు పంపాడు. అందులో ఆయన యీ విధంగా వ్రాశాడు.

"భారతదేశం అనేక ప్రాంతాల్లో కమ్యూనిస్టు పార్టీ ఆఫీసులమీద జరిగిన దాడుల ...

లేదని ప్రభుత్వం యీ దాడులబాధ్యత తనకేమీ లేదని తప్పించుకుంటుందనడం స్పష్టం. ప్రకాశంగారు తదితర కాంగ్రెసుమంత్రులూ ఈ మధ్య చేసిన కమ్యూనిస్టు వ్యతిరేక ప్రకటనలను ఆధారంగా తీసుకుని కేంద్రంలో వున్నతాత్కాలిక ప్రభుత్వంమీదా, రాష్ట్రాల్లోని కాంగ్రెసు ప్రభుత్వంమీదా, లేబరుప్రభుత్వం ఈ పాపాన్నంతా రుద్దేస్తుంది.

కాంగ్రెసు మంత్రుల 'సమర్థన'

దీనికి బాధ్యులెవరు?

భూమిశిస్తు బిల్లు

(9 వ పేజీ తరువాయి)

బకాయీలు రద్దుచేయాలి

సర్వేసెటిల్‌మెంటు ఖర్చులు రైతులపై వేయరాదు

సీటి పంపకం

దేశాభిమాని ధరావతు

(12 వ పేజీ తరువాయి)

యువక కాప్రేడ్సు అంతా దైర్యంతో ముందుకు వచ్చి, నాయకులు అరెస్టయిన రోజుననే పత్రికను తీసుకువచ్చారు. ధరావతుకై చెల్లించవలసిన డబ్బు మూడువేల రూపాయలు వసూలు చేయడానికి నాలుగు రోజులుకన్నా వ్యవధిలేదు. కాని విరాళాలకై మా విజ్ఞప్తి ననుసరించి ప్రజలు మేమనుకొన్న దానికన్నా ఎక్కువ సహకారం చూపారు. కొద్దికొద్ది మొత్తాలైనప్పటికీ ఒక్క కేరళ రాష్ట్రంనుండే గాక భారతదేశం అంతటినుండీ షరకాలు వచ్చిపడ్డాయి. బొంబాయి, ఢిల్లీ, మైసూరు, సిలోన్ లనుండి కూడా విరాళాలు వచ్చాయి, పార్టీ యూనిట్ ఉన్న ప్రతి గ్రామంనుండి అంతో, ఇంతో పంపుతూ వచ్చారు. పార్టీలేని గ్రామాలలో కూడ 'దేశాభిమాని' ...

వ్యక్తిస్వాతంత్ర్య హరణం ప్రజా ప్రభుత్వానికి తగదు

ఆర్డినెన్సుపై వివిధ విద్యార్థుల ప్రకటనలు

కడప బారిష్టరు

కడప, ఫిబ్రవరి 14

శ్రీ యస్. కృష్ణస్వామి, బారిష్టరు ఇలా పత్రికా ప్రకటన చేస్తున్నారు:

ప్రజా మంత్రివర్గం అధికారంలోకి వచ్చిన ...

కందయ్య, తాలూకా కాంగ్రెస్ కమిటీ సభ్యుడు, పంచాయతీబోర్డు సభ్యుడు గార్లు మద్రాసు ప్రభుత్వపు ఆర్డినెన్సును ఖండిస్తూ యీ క్రింది సంయుక్త ప్రకటన చేస్తున్నారు.

మద్రాసు ప్రభుత్వమువారు ... అమలుజరిపిన ప్రజారక్షణ ఆర్డినెన్సు ...

దివి తాలూకా కిసాన్ కాంగ్రెస్ మాజీ కార్యదర్శి

పత్తికొండ తాలూకా విద్యార్థుల నిరసన

కమ్యూనిస్టు ఉద్యమాన్ని ఎవ్వరూ అణచలేరు!

ఫ్రెంచి కమ్యూనిస్టు పత్రిక చరిత్ర చాటుతూన్న సత్యము

రమేశ్ సాంగ్వి

ఈనాడు ఫ్రాన్సులో అన్నిటికన్నా ఎక్కువ ప్రచారంలో ఉన్న పత్రిక కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'లాహ్యూమానిటీ' అయిదు లక్షలకు పైగా ప్రతులు అచ్చు వేస్తున్నారు ప్రజాభిమానాన్ని ఇది చూరగొన్నంతగా ఇంకేపత్రికా పొందలేదు. ఈ ప్రజల కష్టసుఖాలలో నలభై ఏళ్ళుగ భాగం పంచుకుంటూ వచ్చింది. ప్రజల శ్రేయస్సుకోసం, కార్మికుల హక్కులకోసం ఎడతెగని పోరాటము సాగించిందా పత్రిక. నాజీ దురాక్రమణ కాలంలో రహస్యంగా ఉంటూ, స్వాతంత్ర్య పోరాటాన్ని ముందుకు నడిపింది.

దేశంలోని, విదేశాల్లోని అభివృద్ధి నిరోధకులూ, సామ్రాజ్యవాదులు దీనిని ద్వేషించేటంతగా మరి దేనినీ ద్వేషించరు.

కలకత్తాలో మతకలహాలు చెలరేగిన రోజుల్లో, ఫ్రాన్సులోని ఫ్రెంచి, ఇంగ్లీషు పత్రికలన్నీ. వాటిని అవకాశంగా తీసుకొని భారతీయులు వట్టి అనాగరికులని అడి పోసాయి. ఒక్క 'లాహ్యూమానిటీ' మాత్రమే ఈ మతకలహాలు బ్రిటిష్ సామ్రాజ్యవాదుల కుట్ర ఫలితమని వివరించింది.

ఇప్పుడు వీట్-నామ్ పై ఫ్రెంచి సామ్రాజ్యవాదులు సాగిస్తున్న పోరాటాన్ని ఆపించడానికి తీవ్రంగా కృషి చేస్తున్నది ఈ పత్రికే.

ఇదంతా చూచి ఈ పత్రిక చరిత్ర తెలుసుకోవాలనే కుతూహలం నాకు కలిగింది. ఈ పత్రికను గురించి ఎవరినడిగినా, "మార్సెల్ కాచిన్ - ఆ పత్రిక జీవితమే అతని జీవితం. అతని కలుసుకోండి," అన్నమాటలే విని పించాయి.

అతనిని కలుసుకొనే భాగ్యం త్వరలోనే కలిగింది. ఆ ఎనభై ఏళ్ళ వృద్ధు జీవితంలో 60 ఏళ్ళు విప్లవ పోరాటాల్లోనే గడిచాయి. అతను చెప్పిన ఉజ్వల గాథ ఇది—

సామ్రాజ్యవ్యతిరేక పోరాటంలోనే పుట్టుక

"ఇరవైయవ శతాబ్దం ప్రారంభమయిన రోజులవి ఫ్రెంచి సామ్రాజ్యవాదం విజృంభిస్తున్న రోజులు ఈ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగానూ సామాజిక న్యాయంకోసం పోరాడడానికి ఒక పత్రిక అవసరమని ఆ రోజుల్లోనే గుర్తించాము. అమరమూర్తి జారెస్ ఆ పోరాటానికి నాయకత్వం వహించాడు. మేము అతని సహచరులుగా ఉండేవాళ్ళం.

"1904లో కొన్నివిరాళాలు ప్రోగుచేశాం. లాహ్యూమానిటీ మొదటి సంచికను తీసుకు వచ్చాం. ఈ విధంగా పోరాటంలోనే ఈ పత్రికపుట్టింది. ప్రజాశ్రేయస్సుకోసం కృషి చేయడమే దాని ఆశయం.

"మొదటి నుండీ నేను దానికి వ్యాసాలు రాస్తుండేవాడిని. జారెస్ అప్పత్రికను సోషలిస్టు పార్టీకిచ్చినా, అది కార్మికవర్గ పోరాటాన్ని సరసకుండా వట్టి జీవకారుణ్యదృష్టితోనే సాగేది. అలాగే ఉండరాదని, వర్గపోరాట పత్రికగా ఉండకూడదని సోషలిస్టు పార్టీలో ద్రోహులు, ఆ రోజుల్లోనే అడ్డుతగిలింది.

"రష్యా విప్లవంతో మా పత్రిక స్వరూపం పూర్తిగా మారింది. అంతకుముందే 1912 లో పత్రిక సంపాదకవర్గంలోకి నన్ను ఎన్నుకున్నారు. మానవజాతి చరిత్రలో నూతన శకారంభమైన మేము రష్యా విప్లవాన్ని అభినందించాము.

"1920–21లో నేను, సోషలిస్టు పార్టీప్రతినిధిగా మాస్కోవెళ్ళాను. లెనిన్‌తో దీర్ఘచర్చలు జరిపాను.

"ఆ తరువాత కొద్దిరోజులకే ఫ్రెంచి సోషలిస్టుపార్టీ, నాలుగింట మూడువంతులు మెజారిటీతో కమ్యూనిస్టుఇంటర్నేషనల్‌లో తీర్మానించింది. అప్పటినుండీ 'ల్యాహూమానిటీ' కమ్యూనిస్టుపార్టీ పత్రిక అయింది. నన్ను ప్రధాన సంపాదకునిగా ఎన్నుకున్నారు. నేటివరకు ఆస్థానంలో నన్నే ఉంచుతున్నారు.

వలసదేశ స్వాతంత్ర్యకోసం పోరాటం

"అప్పటినుండి అసలుపోరాటం ప్రారంభమయింది. ఫ్రెంచి ధనికవర్గమంతా మా పత్రికను అణచడానికి తన శక్తినంతటినీ కేంద్రీకరించారు.

"వలసదేశాలసమస్యతో మాకు పరీక్ష సమయం ప్రారంభమయింది. 1923 లో ఫ్రెంచిప్రభుత్వం మొరాకోమీద దాడిప్రారంభించింది. ఆ పోరాటం మూడేళ్లు సాగింది. దానిని ఖండిస్తూ మూడేళ్ళు మేమూ మాపత్రిక తీవ్రప్రచారం చేశాము. అదంతా మేము ఏకాకిగా నిలబడి సాగించిన పోరాటమే. చాల కష్టతరమైనపని అది.

"మొరాకోపై యుద్ధాన్ని ఖండిస్తూ 35 మందిమి ఒక మానిఫెస్టో ప్రకటించాం. మా 35 మందిమీదా ప్రభుత్వం కేసులు పెట్టింది. పెద్ద జరిమానా విధించింది. ఆ దెబ్బతో 'లాహ్యూమానిటీ' మూలపడుతుందని అభివృద్ధి నిరోధకులు మురిసిపోయారు.

ప్రజలే జీవితాధారం

"పాపం, వాళ్ళముచ్చట తీరలేదు. 'లాహ్యూమానిటీ' జీవితాధారం కార్మిక వర్గం. క్లిష్టసమయంలో పత్రికను ఆదుకున్నది ఆ ప్రజలే. దెబ్బను తట్టుకొని పత్రిక దిగ్విజయంగా కొనసాగింది.

"ఇలాంటి క్లిష్టపరిస్థితులను మాపత్రిక ఎన్నోసార్లు ఎదుర్కొంది. 1929 లో దేశమంతటితోపాటు మాకూ ఆర్థికంగా చాల కష్టసమయం వచ్చింది. మాకున్నదంతా అమ్మివేశాం. అయినా అప్పు చాలిందికాదు. మాకు అప్పు ఇవ్వడానికి ఒక బ్యాంకు ఒప్పుకుంది. కాని ప్రభుత్వం కుట్రపన్ని ఆ బ్యాంకును నాశనం చేసేసింది. ఇక మాపని అయిపోయిందనుకున్నారు ధనికవర్గాలు.

"మళ్ళా వారికి ఆశాభంగం కలిగింది. మా పార్టీ కన్నతండ్రులూ, కన్నతల్లులు అయిన ఫ్రెంచి ప్రజా సామాన్యానికి పిలుపునిచ్చేసింది. కార్మిక కర్షకులవద్దకు బయలుదేరాం. తాము బాధపడుతున్నా లెక్కచేయక సహాయం చేశారు. 20 లక్షల ఫ్రాంకులు ఆ విధంగా వసూలయింది. మునుపటికన్నా అధికతర బలంతో మేము ఆపదనుండి బయటపడ్డాం.

యుద్ధ సమయంలో

"అన్నిటికన్నా క్లిష్టతర పరిస్థితులను మొన్నటి యుద్ధ-రోజుల్లో ఎదుర్కొన్నాం. 1939 లో ఫ్రెంచి ప్రభుత్వం సోవియట్ సహకారాన్ని తృణీకరించింది. మమ్మల్ని కూడా సోవియటు వ్యతిరేక ధోరణిని అవలంబించమంది. మేమందు కంగీకరించలేదు. పార్టీని, పత్రికనూ నిషేధించారు.

"ఈ పద్ధతులతో కమ్యూనిస్టు ఉద్యమాన్ని అరికట్టడం ఏ దేశములో నయినా, ఎవరికయినా సాధ్యమయిందా? మా ఉద్యమానికి పునాదులు ప్రజలు. మా భావ ప్రకటనను అరికట్టడం మమ్ములను అణచడం ఎవ్వరి తరమూ కాదు. మా పార్టీపై తీసిన ఈ దెబ్బను ప్రతిఘటించడంతో ఫ్రెంచిప్రజల స్వాతంత్ర్య పోరాటం ప్రారంభమయింది.

"అది జరిగిన కొద్దిరోజుల్లోనే ఫ్రెంచి ధనికవర్గాలు ఫ్రాన్సును నాజీ హిట్లరుకు అమ్మివేశారు. మా దేశ చరిత్రలో అతి విషాదకర ఘట్టం ప్రారంభమయింది.

కాని, ఆరోజుల్లోకూడా 'లాహ్యూమానిటీ' ఫ్రెంచి ప్రజలపట్ల తన కర్తవ్యన్ని ఒక్కనాడూ విస్మరించలేదు. రహస్యంగా దిన పత్రికను ప్రచురించడం ఎంతకష్టతరమైన పనో వేరేచెప్పనక్కరలేదు.

"నాజీ సి. ఐ. డి. యంత్రం దేశమంతట అల్లుకొనిపోయింది. మాపత్రికతో సంబంధ ముందని అనుమానించిన వారినందరినీ చిత్రహింసలపాల్జేసి, చివరకు కాల్చి చంపేవారు.

"కాని, ఎలాంటి ప్రమాదాలకైనా వెరువక మా కృషిని కొనసాగించాం రైతుల గుడ్లదాలిళ్ళలో, కార్మికుల వంటశాలల్లో, జాలరుల పడవల్లో-ఎక్కడవీలైతే అక్కడి అచ్చుకూర్చే ఏర్పాట్లు చేశాం. చేతిమరలతో అచ్చువేసేవాళ్ళం. ఆ రహస్య పత్రికలు దేశమంతటా ప్రాకిపోయేవి. అచిన్న

రహస్య ప్రతుల్లో ఫ్రెంచి స్వాతంత్ర్య పోరాటదీక్ష, ప్రతి అక్షరంలోనూ ప్రతిధ్వనించేది. అది ఫ్రెంచిప్రజావాణి: పవిత్ర విప్లవగీతం:

"ఫ్రెంచి ప్రజా జీవితంలో ఆ రహస్య పత్రికలు ఒక నూతన అభ్యుదయ ఉద్యమాన్ని ప్రారంభించాయి. ఆ అభ్యుదయ పంథా ఈనాడు బహుముఖాలుగా వ్యాపిస్తోంది.

యుద్ధరంగంలో మొదటి శ్రేణి

"1944 ఆగస్టులో, జర్మన్ దురాక్రమణదారులమీద పారిస్ ప్రజలు తిరగబడ్డారు. జర్మన్లతో సహకరించిన ద్రోహుల ముద్రణాలయాలను స్వాధీనం చేసుకోవాలని 'నాజీ ప్రతిఘటన ఉద్యమంలో' వివిధ వర్గాలవారినీ రహస్యదినాల్లోనే నిశ్చయించుకున్నాం. అభివృద్ధి నిరోధక పత్రిక లన్నింటిలోను మరీ అధ్వాన్నమయిన 'పెటిట్ పారిసీన్' ముద్రణాలయాన్ని 'లాహ్యూమానిటీ' కి తీసుకోవాలని నేను పట్టుపట్టాను.

"పారిస్‌లో తిరుగుబాటుప్రారంభించగానే మా కామ్రేడ్స్ మరతుపాకులతో ఈ ముద్రణాలయంలో ప్రవేశించి, స్వాధీనంచేసుకున్నారు. స్వాధీనంచేసుకున్న అరగంటలోనే పత్రికను బయటికితెచ్చారు. "పారిస్ ప్రజలారా - ముందుకుపదండి" అనే శీర్షిక జాజ్వల్యమానంగా ప్రకాశించింది

"మొదటినుండీ 'లాహ్యూమానిటీ' సంప్రదాయం అదే - యుద్ధరంగంలో మొదటి శ్రేణిలో నిలబడడమే!

"నేనీ కార్యాలయంలో మొట్టమొదట సారి అడుగుపెట్టినప్పుడు నాలో అనేక భావాలు రేగాయి. కోటీశ్వరుడైన డిప్యూయ్ ఆఫీసుగా ఉండేది ఇది. మాపార్టీని పూర్తిగా నాశనంచేయాలని ఆయన ఎన్నో కలలు కన్నాడు. ఇప్పుడిది మా కార్యాలయమయింది. అభ్యుదయ మార్గాన ముందుకు పోతూన్న మానవజాతి చరిత్ర. ఆ అభివృద్ధి నిరోధకుడిని. ప్రజాకంటకుడిని తుడిచిపెట్టేసింది.

"'లాహ్యూమానిటీ' ని ప్రారంభించిన మొదటి 20 మందిలో నలుగురం మాత్రమే మిగిలాము. మిగిలినవారంతా ఫ్రెంచిప్రజల స్వాతంత్ర్యపోరాటంలో ఆత్మార్పణ చేశారు. వారి విప్లవదీక్ష, వారి త్యాగం, మా చైతన్యాన్ని, దీక్షను ద్విగుణీకృతం చేస్తూంది. వారు పాల్గొన్నపోరాటం ఇంకా పూర్తికాలేదు

"'లాహ్యూమానిటీ' ఎన్నో ఉజ్వలపోరాటాలు సాగించింది. ఇకముందు కూడా ప్రజల ఉత్తమ ఆశయంకోసం జరిగే పోరాటంలో పాల్గొంటూనే ఉంటుంది.

"లెనిన్ నాతో ఒకసారి ఇలా అన్నారు:

కాచిన్. కమ్యూనిస్టు పత్రికసర్వకాల సర్వావస్థలలోనూ, ప్రజలకు సేవచేయాలి; వారిని ముందుకు నడపాలి; వారి శ్రేయస్సు కోసంపోరాడాలి. అలా చేసిననాడే ప్రజలు పత్రికను తమ పత్రికగా చూచుకుంటారు.

"ఈ ఉపదేశాన్ననుసరించే మా పార్టీ 'లాహ్యూమానిటీ' నడపడానికిపాటుపడింది," అని చెప్పి మార్సెల్ కాచిన్ తన ఉజ్వల గాథను ముగించాడు.

పదిలక్షల ప్రజలతో 'లాహ్యూమానిటీ' ఉత్సవం

'లాహ్యూమానిటీ' ఫ్రెంచి ప్రజావాణి అని కాచిన్ చెప్పిన మాటలు 1946 సెప్టెంబరులో, పారిస్‌లో నేను చూచిన 'లాహ్యూమానిటీ' ఉత్సవాన్ని గుర్తుకు తెచ్చాయి.

ఈ ఉత్సవం ఒక పెద్ద మైదానంలో జరిగింది. ఇండియాలో బ్రహ్మాండంగా జరిగే రైతుమహాసభలను జ్ఞప్తికి తెచ్చిందా ఉత్సవం. ఎర్రజెండాలతో ఉన్న గుడారాలు దూరానికి ఒక మహా పట్టణంలా కనబడ్డాయి.

పదిలక్షలమంది ఆ ఉత్సవంలో పాల్గొన్నారు. అందరూ 20 ఫ్రాంకులు (రెండు అణాలు) టిక్కెట్టు కొనివచ్చినవారే.

తమ అభిమాన పత్రిక జరుపుతూన్న ఉత్సవమది. తమ ఉత్సవం నిర్విరామంగా ముతో పాడారు. నృత్యంచేశారు. మార్సెల్ కాచిన్ ఉపన్యాసాన్ని ఎంతో శ్రద్ధతో విన్నారు. తరువాత ఫ్రాన్సు చరిత్రనుపూర్తిగా వివరిస్తూ 'లాహ్యూమానిటీ' కార్యాలయంవారు తయారు చేసిన చిత్రపటాల ప్రదర్శనను చూచారు.

ఫ్రాన్సు ఆటగాళ్ళతో ఉత్తమోత్తములు కలిసి ఆడిన ఆటలు చూచారు. నాట్యకళలో అగ్రశ్రేణికి చెందినవారి ప్రదర్శనలు జరిగాయి. ఆ ప్రదర్శనకు వేదికను తయారుచేసినవారూ, దానిపై శిల్పాలను అమర్చినవారూ ఆయా వృత్తుల్లో అగ్రగణ్యులు.

ఇందులో అతిశయోక్తి ఏ మాత్రమూలేదు ఫ్రెంచి విజ్ఞాన, కళా రంగాల్లోని ఉత్తమోత్తమవర్గాలన్నీ ఈ నాడు కమ్యూనిస్టువార్తో చేరి ఉన్నాయి. ఆ నాడు జరిగిన ఉత్సవం ఫ్రాన్సులో తిరిగి నెలకొంటూన్న ఔన్నత్యానికి ఒక ప్రతిబింబం.

దేశాభిమాని ధరావతు ప్రజలే చెల్లిస్తున్నారు

(మా విలేఖరి)

కమ్యూనిస్టు నాయకుల అరెస్టుచేసిన కొద్దికాలంలోనే మళయాళీ కమ్యూనిస్టు పత్రిక 'దేశాభిమాని' ముద్రాపకుని (ఇప్పుడు వెల్లూరు జైలులో డిటెన్ చేయబడ్డారు.) రు 3000 లు ధరావతు కట్టమని మద్రాసు ప్రభుత్వం కోరింది. 'మాప్లా తిరుగుబాటు' ను గురించి వ్యాసాల ప్రాశారని ఈ ధరావతు కోరబడిందట.

ముఖ్య కమ్యూనిస్టు నాయకుల వందరినీ అరెస్టు చేశాక ఈ విధంగా ధరావతు కోరితే ఇక పత్రిక ఆగిపోతుందనీ, కుర్రవాళ్లు పత్రికను నడపలేరనీ ప్రభుత్వం తలచింది.

(మిగతా 11 వ పేజీలో)

వీట్-నామ్ స్వాతంత్ర్య పోరాటం

హో-చి-మిన్ వివరణ

ఇండోచైనాలోని ఫ్రెంచి సామ్రాజ్యవాద అధికారులు తమకు ఏమాత్రమైనసరే ప్రతికూలంగాఉన్న వార్తలను బయటికి పోనీయడం లేదని అక్కడి రాయిటరు ప్రత్యేక విలేఖరి రాస్తున్నాడు. ఆ కారణంచేత తాను వీట్‌నామ్ ప్రజాప్రభుత్వ ప్రధాని అయిన హో-చి-మిన్‌కు పంపిన ప్రశ్నలనూ, వాటికి వచ్చిన జవాబులను వివరంగా మనిషిద్వారా సింగపూర్‌కు పంపవలసి వచ్చిందన్నాడు.

ఇండోచైనా సమస్యను ఫ్రాన్సు త్వరలో శాంతియుతంగా పరిష్కరించలేక పోతే తాము మిత్రరాజ్యసమితికి ఫిర్యాదు చేస్తామని హో-చి-మిన్ ఒక ప్రశ్నకు జవాబిచ్చాడు. విదేశాంగ మంత్రుల కౌన్సిలు జోక్యం కలిగించుకోవాలని బహుశా అడుగుతామన్నాడు.

కమ్యూనిస్టు సంస్థఅనడంఅబద్ధం

మరొక ప్రశ్న—వీట్-మిన్ (వీట్-నామ్ స్వాతంత్ర్య సంఘటన) కమ్యూనిస్టు సంస్థ అని ఫ్రెంచి వారంటున్నారు. అదెంతవరకు నిజం?

జవాబు—"వీట్ మిన్ లో వివిధ పక్షాలున్నాయి. సోషలిస్టు, కమ్యూనిస్టు, డెమాక్రాట్, నేషనలిస్టు పార్టీలన్నీ కలిసిఉన్నాయి. బౌద్ధ, కాథలిక్కు మొదలైన నాన్ పార్టీ సంస్థలుకూడా కలిసిఉన్నాయి. భూస్వాములు కూడా ఉన్నారు

"మా మంత్రివర్గంలో కూడా వివిధపార్టీలవారున్నారు. మా అంతరంగిక శాఖ మంత్రి నాన్‌పార్టీ ప్రముఖుడు 70 ఏళ్ళ వృద్ధు. లోగడ ఫ్రెంచివారిచేతుల్లో 14 సంవత్సరాలు ద్వీపాంతరవాస శిక్ష ననుభవించాడు.

"మా కార్యక్రమం సోషలిస్టుదీకాదు, కమ్యూనిస్టుల కార్యక్రమమూకాదు. ప్రతి పౌరునికీ దానికంత తిండి, బట్ట ఉత్పత్తి చేయడమే మాముఖ్య కార్యక్రమం. విదురు కట్టుబాటులేకుండా చేసుకోగలిగాము. అందరికీ విద్య, అందరికీ ప్రజాతంత్ర హక్కులు - ఇవే మా లక్ష్యాలు.

"పత్రికా విలేఖరులకందరికీ మరొక విషయం చెప్పదలచాను. మా వీట్‌మిన్ జపానువారిచేత నడుపబడుతూన్నదని ఫ్రెంచి అధికారులు విలేఖరులతో చెబుతున్నారు. ఇది సర్వాబద్ధము. 1945 లో మా గెరిల్లాలు జపాను ఆక్రమణ సైన్యాన్ని ఎదిరించి యుద్ధంచేస్తున్న రోజుల్లో కొంతమంది అమెరికావారు మా అతిథులుగా ఉన్నారు. మేమెంతవరకు జపానువారి బంటులమో వారు చెప్పగలరు."

జాతీయాశయము

ప్రశ్న: "ఏ షరతులమీద మీరు యుద్ధ విరమణకు ఒప్పుకుంటారు?"

జవాబు:- "అన్నాంప్రజలు నివసిస్తున్న కొచ్చిన్ చైనా, అన్నాం, టోన్‌కిన్ రాష్ట్రాలను ఏకఖండంగా గుర్తించి, ఆ రాజ్యం యొక్క స్వాతంత్ర్యాన్ని అంగీకరించాలనే మా కోరిక. ఆ కోరికను అంగీకరించిన క్షణమే మేము యుద్ధాన్ని విరమిస్తాము."

ప్రశ్న: యుద్ధాన్ని మీరే తెచ్చగొట్టారని ఫ్రెంచివారంటున్నారు, దానికేమంటారు?"

జవాబు: "గత మార్చినుండి ఫ్రెంచి అధికారులేమేమి చేశారో చూస్తే యుద్ధానికి ఎవరు కారకులో బోధపడుతుంది. ఒడంబడిక షరతుల్లో ఒక్కదానినీ వారు అమలు జరపలేదు. కొచ్చిన్ చైనా ప్రజలపై రాక్షస దర్పాలు సాగించారు. హనోయ్ ప్రాంతంలో మా ప్రదేశాలను దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారు. వినపరి దుండగాలకు లెక్కలేదు.

"ఫ్రెంచి వలసమంత్రితోపాటు వచ్చిన డాక్టరు మోటెన్ (ఫ్రెంచి సోషలిస్టు-మంత్రివర్గ సభ్యుడు) ఇక్కడి పరిస్థితులను గురించి రాసిన వ్యాసాలు అంతా పఠించేయగలరు."

ఈ యుద్ధం ఫలితంగా ఇండోచైనాకు ఆర్థికంగా పెద్ద దెబ్బ తగులుతూందని హో-చి-మిన్ అన్నాడు.

Edited, Printed & Published by Katragadda Rajagopala rao at the Prajasakti Press, Moghalrajapuram, Bezwada.

END OF ISSUE